




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 12 | వెల : 4 | మంగళవారం 24 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

/హైదరాబాద్,డిసెంబర్23: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

- రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్23:అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.

మిగతా 2లో...

## యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని


వివరాలు 2లో

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్23: ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు



పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 22 మంది మృతి

జెరూసలెం,డిసెంబర్23: గాజా పై శనివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సాగించిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. మువాసీ ఏరియాలో ఇజ్రాయెల్ ప్రకటించిన మానవతా జోన్‌లోని శరణార్థి శిబిరంపై సోమవారం జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు సహాయం అందిస్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మృతి చెందారని నాసర్ ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి.మువాసీలో కారుపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపోయారు. వేరే దాడిలో ఒకరు చనిపోయారు. డెయిర్ అల్ బలా నగరంలో శరణార్థుల శిబిరంగా మారిన



స్కూలుపై వైమానికదాడి వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అల్ అక్సా మార్టైర్స్ ఆస్పత్రి వెల్లడించింది. ప్రజల్లో కలిసి ఉంటున్న ఉగ్రవాదులపై నే తాము దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయాక మానవతా జోన్‌లో హమాస్ మిలిటెంట్‌ను టార్గెట్ చేసి దాడి చేసినట్టు పేర్కొంది.

# అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

- నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్23: సినీ నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉద యం 11 గంటలకు విచారణకు రావాలని నోటీ సులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘట నలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు.దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న



ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

# రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా...

### క్షమాపణలు చెబుతూ సీపీ ఆనంద్ పోస్ట్

/హైదరాబాద్,డిసెంబర్23: జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్య లకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.



సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# వంగరలో నవోదయ విద్యాలయం

- పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం

హనుమకొండ,డిసెంబర్23: నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి

మిగతా 2లో...

## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు

/న్యూఢిల్లీ, డిసెంబర్ 23: భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశా లున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.

మిగతా 2లో...



## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట


వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి వ్యవహారం

**- క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన కెసిఆర్, హరీష్ రావు**

హైదరాబాద్,డిసెంబర్23:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

/హైదరాబాద్,డిసెంబర్23: బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ

/హైదరాబాద్,డిసెంబర్23: ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆల య బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## వంగరలో నవోదయ విద్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రేమజంటను రప్పించి పెళ్లి చేస్తామని ఫోన్

**- అర్థరాత్రి వేళ యువకుడి దారుణ హత్య**

/హైదరాబాద్,డిసెంబర్23: పారిపోయిన ప్రేమజంటను ఇంటికి రప్పించి అనంతరం యువకుడిని గుర్తు తెలియని యువకులు కత్తులతో పొడిచ చంపారు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి లోపి ఆలీ కాంప్లెక్స్‌లో మహమ్మద్ సమీర్(25) వెల్డింగ్ పనులు జీవనం సాగిస్తున్నారు. గత సంవత్సరం నాచారంలోని ఓ భవనానికి వెల్లింగ్ పనులు చేయడానికి వెళ్లాడు. భవనం యజమాని కూతురుతో సమీర్ ప్రేమలో పడ్డాడు. గతంలో ఇద్దరు కలిసి అస్సాంకు పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరికి ప్రేమ పెళ్లి చేస్తామని యువతి కుటుంబ సభ్యులు చెప్పడంతో హైదరాబాద్‌కు వచ్చారు. అమ్మాయిని తీసుకెళ్లి మరో వ్యక్తితో నిశ్చితార్థం చేయడంతో సమీర్ అడ్డుపడినట్లు సమాచారం. డిసెంబర్ 21న అర్థరాత్రి సమీర్ ఇంటి బయట కూర్చున్నాడు. కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి కత్తులతో సమీర్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అడ్డుకోవడానికి ప్రయత్నించిడంతో వారిపై కూడా దాడి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి కుటుంబ సభ్యులు పరారీలో ఉండడంతో వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్‌గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో యుపిఐ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

- **ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్టులు**
- **బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు**

మెదక్,డిసెంబర్ 22: క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్థిల్లుతున్నదని చెప్పారు.కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని



ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలవు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.

# నమ్మక ద్రోహానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం

- **నమ్మించి నట్టేట ముంచుతుంది : ఎమ్మెల్సీ కవిత**



హైదరాబాద్,డిసెంబర్23: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం, రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఎన్నికల ముందు ఓ మాట.. ఎన్నికలలో గెలిచాక మరో మాట.. ఇదీ రేవంత్ రెడ్డి గారి రెండు నాల్కల ధోరణి కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, నాచుపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతుల భూములను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండాలో రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు రైతులను అప్పు చెల్లించాలంటూ వేధించడం , రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిదర్శనం.' అంటూ ట్వీట్ చేశారు.

# అంగరంగ వైభవంగా పివి సింధి పెళ్లి

- **ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట**
- **నేడు హైదరాబాద్‌లో వివాహ విందు**



హైదరాబాద్,డిసెంబర్23: భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హోటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు.

# యువతకు 10 లక్షల ప్రభుత్వోద్యోగాల కల్పన: ప్రధాని

- **ఏడాదిన్నరలో ఆ శాశ్వత ఉద్యోగాలు ఇచ్చాం**
- **71 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలు**
- **రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ వెల్లడి**



న్యూఢిల్లీ, డిసెంబర్ 23: గడచిన ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో యువజనులకు రమారమి పది లక్షల శాశ్వత ప్రభుత్వోద్యోగాలను తమ ప్రభుత్వం కల్పించిందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. పరోక్షంగా ఒక రోజ్‌గార్ మేళాలో రిక్రూట్‌లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, పూర్వపు ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ ఆ విధంగా 'మిషన్ పద్ధతి'లో ఉద్యోగాల కల్పన జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో 71 వేల మందికి పైగా వ్యక్తులకు నియామక పత్రాలు అందజేశారు. యువ జనాభా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. నిజాయతీ, పారదర్శకత నియామక ప్రక్రియకు ఆధారంగా ఉన్నాయని మోడీ చెప్పారు. కొత్త నియుక్తులలో అధిక సంఖ్యాకులు మహిళలని మోడీ తెలియజేశారు. వారు ప్రతి రంగంలో స్వావలంబన సాధించాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆయన తెలిపారు. 'పిఎం ఆవాస్ యోజన' కింద నిర్మించిన ఇళ్ల యజమానుల్లో అధిక సంఖ్యాకులు మహిళలే అని ప్రధాని చెప్పారు. దేశంలో మహిళా వికాసం చోటు చేసుకుంటున్నదని ఆయన చెప్పారు. భారతీయ యువజనుల సామర్థ్యాలను, ప్రతిభను గరిష్ఠంగా వినియోగించుకోవడం తమ ప్రభుత్వ ప్రాథమ్యం అని మోడీ తెలియజేశారు. స్టార్టప్ భారత్, డిజిటల్ భారత్ లేదా రోదసి, రక్షణ రంగాల్లో సంస్కరణలు వంటి పలు పథకాలకు వారే కేంద్రమని ఆయన పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి) యువజనుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకున్నదని ఆయన చెబుతూ, ఈ విషయంలో మాతృభాష వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉద్ఘాటించారు. యువజనులు 13 భారతీయ భాషల్లో నియామక పరీక్షలు రాయగలిగేందుకు భాష అడ్డుగోడ కాకుండా తమ ప్రభుత్వం చూసిందని ప్రధాని తెలిపారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్ గ్రామీణ భారతం అభివృద్ధి కోసం, దేశ ప్రగతి కోసం పాటుపడ్డారని మోడీ పేర్కొంటూ, గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాల కల్పన, ఉద్యోగాల సృష్టి ద్వారా తమ ప్రభుత్వం ఆయన విధానాన్ని అనుసరించిందని తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, కొత్తగా నియమించిన 71 వేల మందిలో 29 శాతం మందికి పైగా ఒబిసి కేటగరీకి చెందినవారని తెలియజేశారు. వెనుకబడిన తరగతుల వారి నియామకం యుపిఎ హయాంలో కన్నా మోడీ ప్రభుత్వ హయాంలో 27 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన తెలిపారు.

# దీపావళికి ముందే బాంబులు పేలుస్తామన్న
# పొంగులేటి బాంబులు తుస్సుమన్నాయా

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**



**నేరేడుచర్ల : డిసెంబర్ 23,** విదేశీ పర్యటనలో ఉండి... దీపావళికి ముందే బాంబులు పేలుస్తామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పెల్చలేకపోయారు.మీ బాంబులు తుస్సు మన్నాయా అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సూటిగా ప్రశ్నించారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... బాంబుల శాఖ మంత్రి గా పేరొందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తరచూ పత్రికా విలేకరుల ముందు కామెడీ చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో ఉద్ధరించినట్టుగా తమకు తాము కితాబు ఇచ్చుకుంటున్నారని, నిజానికి గతంలో ఉన్న బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమెరుగ్గా ఉన్న మాట వాస్తవం అయినప్పటికీ, రాష్ట్రంలో ఉన్న ప్రతి మంత్రి ముఖ్య మంత్రిగా ఫీలవుతున్నారని,ప్రతి ఎమ్మెల్యే మంత్రిగా ఫీల్ అవుతున్నారని ఇది ప్రభుత్వానికి అంత ఆరోగ్యకర%శీ%కాదని ఆయన హితవు పలికారు.గత ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు 12 వేలు ఆర్థిక సహాయంతో పాటు, మహిళలకు 2500 ప్రతినెలా ఉచితంగా ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని, ప్రతి విద్యార్థినికి ఎలక్ట్రికల్ స్కూటీ ఉచితంగా అందిస్తామని, ఇంకా ఇలాంటి అనేక వాగ్దానాలు చేసి ఉన్న విషయాన్ని మంత్రి పొంగులేటి ఎలా విస్మరించారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక సంవత్సరానికే ప్రభుత్వ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో గమనించాలని,బాకా ఊదే పత్రికల ఆధారంగా పరిపాలన కొనసాగించరాదని, ముఖ్యంగా రైతు భరోసా విషయంలో గ్రామీణ స్థాయిలో ఉన్న అందరూ ప్రభుత్వ పట్ల వ్యతిరేకంగా ఉన్నారని, అందువల్ల మంత్రులు,ఎమ్మెల్యేలు తమ కార్లను దిగి పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించి ప్రజాభిప్రాయ%శీ% సేకరించి, పరిపాలన కొనసాగించాలని ఆయన సూచించారు. నిత్యం ప్రజల మధ్య ఉండే మాలాంటి వామపక్ష కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలో తీసుకుంటే మరో 9 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడుకొమ్మరాజు వెంకట్ ఉన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వం లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే

**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -23 (న్యూస్ 9):** బారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్రహెూం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ,కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమానించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హెూమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే మంథనిలో మాత్రంకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయనపేరుఎత్తరని ఎద్దేవా చేశారు.మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు. దేశంలోని 140కోట్ల ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని కొట్లాడి ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ప్రాంతంలో ఏ మహనీయుడు గౌరవించబడటం లేదని, కేవలం ఒక్క కుటుంబానికి చెందిన ఇద్దరు తప్ప ఎవరిని గౌరవించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కాకాలాంటి నాయకుడికి సైతం గౌరవం దక్కడం లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని అర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సిద్ధించిందని, నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పూర్తిగా అమలు అయిందని ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్‌కు గౌరవం దక్కేలా 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఈ చరిత్ర బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని, మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించనున్న ట్రాన్స్ జెండర్లు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఈరోజు నుంచి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించనున్న 39 మంది ట్రాన్స్ జెండర్లురాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వీరికి 15 రోజుల శిక్షణ పూర్తి. డ్యూటీలో క్రమశిక్షణ, పనితీరుపై వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపిన సీపీ సీవీ ఆనంద్.

## క్రిస్మస్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి







**వరంగల్ :** వరంగల్ ఓసిటి లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఆధ్వర్య ంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద తదితరులు...

## శివనామస్మరణతో మారు మోగిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం



**వేములవాడ** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలోని శ్రీరాజరా జేశ్వర స్వామి వారి క్షేత్రం సోమవారం కావడంతో భక్తజనసంద్రంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలి తరలివచ్చిన భక్తులతో అలయం రద్దీగా మారింది. క్యూలై న్లు, ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఎటు చూసినా భక్తుల కోలాహలం నెలకొంది. స్వామి వారి దర్శనానికి దాదాపు మూడు గంటలు పట్టింది. ఆలయ ధర్మగుండం భక్తజన సందోహంగా మారింది. ధర్మగుండంలో పుణ్య స్నానాలాచరించిన భక్తులు రాజ న్నను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకుంటున్నారు. సోమవారం 36, 594 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు

## అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక





**వేములవాడ:** ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. రెవెన్యూ శాఖకు 58, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి20, ఎస్ డీ సీకి 10, ఎస్పీకి 7, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ అధికారి కి 4 చొప్పున, ఎల్ డీ ఎం, వేములవాడ మున్సిపల్ కార్యాలయానికి, ఉపాధి కల్పన శాఖకు 3 చొప్పున, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, బోయినపల్లి కి రెండు చొప్పున, ఎంపీడీవో ఇల్లంతకుంట, ముస్తాబాద్, గంభిరావుపేట చందుర్తి, ఇరిగేషన్, జిల్లా వైద్యాధికారి, వ్యవసాయ అధికారి, డీఎం డబ్ల్యూఓ, సెస్, డీటీడబ్ల్యూఓ, హ్యాండ్ లూం అండ్ టెక్స్టైల్స్, డీపీఆర్ఈ, డీఎస్ సీడీ ఓ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీ సిరిసిల్ల, డీబీసీడీఓ ఒకటి చొప్పున మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయి. ఆయా శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు

## వేములవాడలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు నిరసన

క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను దూరం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన
BC. C సర్టిఫికెట్ ఉంటేనే విద్యార్థులను పంపిస్తాం అంటున్న అధ్యాపక బృందంపై విమర్శలు




**వేములవాడ**

క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను తీసుకువెళ్దా మంటే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీసుకువెళ్లనివ్వడం లేదని వేములవాడ పట్టణ ంలోని రెండవ బైపాస్ రోడ్లో గల బోయినపల్లి బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.



బిసి, సి సర్టిఫికెట్ ఉంటేనే క్రిస్మస్ వేడుకలకు పంపుతామని ఉపాధ్యాయులు చెప్తున్నారని మీడియాతో వాపోయారు. క్రిస్మస్ సెలవులపై ఇంకా అధికారుల ఆదేశాలు రాలేదని నీ ద్వారా విద్యార్థులను పంపడం కుదరదంటూ ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఏడాదికి ఒకసారి వచ్చే క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలు ఎంతో సంతోషంగా తమతో పాల్గొనే విధంగా అధికారులు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## అమెరికాలో మరో తెలంగాణ విద్యార్థి మృతి



**హనుమకొండ** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన బండి వంశీ అనుమానాస్పద స్థితిలో మరణించారు. అతడు ఉంటున్న అపార్ట్మెంట్లోని గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న కారులో శవమై కనిపించారు. %మీూ% చదివేందుకు గతేడాది ఆయన అమెరికా వెళ్లారు. వంశీ మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించాలని ఆయన తల్లిదండ్రులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ మల్టీపర్పస్ పార్క్ కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్‌గా నామకరణం చేయాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన ఎంఐఎం పార్టీ కోఆప్షన్ ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా**



**కరీంనగర్, డిసెంబర్, 23** నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఆధునిక హంగులతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ కు దివంగత భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ గా నామకరణం చేయాలని ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మల్టీపర్పస్ పార్క్ త్వరలో ప్రారంభం కాబోతున్న.. ఈనేపథ్యంలో భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, దేశానికి ఎన్నో శాస్త్ర వైజ్ఞానిక పరికరాల అందించిన మహెూన్నతుడు, భారతదేశ ఘన కీర్తిని, విశ్వం నలుమూలల చాటేలా జాతీయ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన మహనీయుడు, మిసైల్ మ్యాన్ దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని నేను ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలిగా విజ్ఞప్తి చేశారు. భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడంతో.. భవిష్యత్ తరాలకు ఆయన సేవలు దేశానికి ఏవిధంగా ఉపయోగపడ్డాయో తెలుస్తుంది. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా చిరస్థాయిగా, చిరస్మరణీయంగా ఆయన పేరును నిలబెట్టాలని గొప్ప సంకల్పంతో దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును మల్టీపర్పస్ పార్కు పెట్టాలని మనవి చేస్తున్నానని చెప్పారు. ఇది యావన్మందికి, అన్ని పార్టీలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని భావిస్తున్నాను. కాబట్టి జిల్లా కలెక్టర్ స్పందించి, ఈమల్టీపర్పస్ పార్క్ కు భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు.

## జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్



**కరీంనగర్, డిసెంబర్ 23** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, కరీంనగర్ ముస్లిం జెఎసి జిల్లా అధ్యక్షుడు హెూటల్ మానేరు అధిపతి షేక్ అబూబకర్ ఖాలీద్, పాత బజార్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అబూబకర్ ఖాలీద్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజంతో పాటు ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో అలీ భాయి, సులేమాన్, ఉస్మాన్, మహబూబ్, షంషేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అవార్డులు

**దరఖాస్తుల ఆహ్వానం - బ్రోచర్ విడుదల**

**హైదరాబాద్:** సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే పాత్రికేయ రంగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్నవారికి అవార్డులు ఇవ్వనున్నట్లు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ప్రకటించింది. హైదరాబాద్ లోని జర్నలిస్టుల కాలనీలో సోమవారం 2024 అవార్డుల బ్రోచర్ ను రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్ కృపాకర్, రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, కార్యదర్శి క్రాంతి లు విడుదల చేశారు. మూడు కేటగిరీలలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తో పాటు డిజిటల్ మీడియాకు ఈ ఏడాది నుంచి అవార్డులు ఇస్తున్నట్లు వారు చెప్పారు. ప్రతి విభాగం నుంచి ప్రతిభావంతులను ఎంపికచేసి ఈ అవార్డులను బహూకరించనున్నారు. సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్ నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ విజేతలను ఎంపిక చేయనుంది. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న ఆసక్తిగల వారు జనవరి 10వ తేదీలోగా ఎంట్రీలు



telangana2017@gmail.com%కు పంపించాలని కోరారు. జనవరి మూడోవారంలో హైదరాబాద్ లో పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**హైదరాబాద్ కమిటీ ప్రకటన :** జర్నలిస్టుల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ కమిటీని ప్రకటించింది. అధ్యక్షులుగా బాలక్రిష్ణ, ఉపాధ్యక్షులుగా కోటిరెడ్డి, నవత, కార్యదర్శిగా పవన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీ హర్ష కోశాధికారిగా సావర్కర్ లను ప్రకటించారు. రాబోయే రోజులు సభ్యత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. . జాతీయ భావజాల వ్యాప్తికి, పాత్రికేయులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అల్లు అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ



**మేడిపల్లి : డిసెంబర్ 23, :** పుష్ప 2లో పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్‌లో ఉండగా హీరో ఉచ్చ పోశాడని.. కొన్ని సీన్స్ పోలీసులను కించపరిచే విధంగా ఉన్నాయని హీరో అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

### సిపిఎం అధ్వర్యంలో కండ్లకు నల్ల రిబ్బన్ లు కట్టుకుని వినూత్న నిరసన



**గార్ల: డిసెంబర్23,** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు.రాజ్యసభ సాక్షి గా అంబేద్కర్ పై వ్యంగ్యంగా మాట్లాడిన బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం అధ్వర్యంలో సోమవారం స్థానిక నెహ్రూ సెంటర్ లో కండ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పేరు ను ఉచ్చరిస్తూ అమిత్ షా చేసిన అహంకారపూరితమైన వ్యాఖ్యలు దేశానికి అవమానకరం అని అందోళన వ్యక్తం చేశారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యాల పట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయని డెబ్బై అయిదు ఏండ్ల రాజ్యాంగంపై చర్చలు జరుగుతున్న క్రమంలో అ రాజ్యాంగ నిర్మాతనే అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, ప్రధాని మోదీ కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం,అంబటి వీరాస్వామి,చింత ఎల్లయ్య, భాగం లోకేశ్వరరావు,కె.రామకృష్ణ,ఎస్.కె. మౌలానా,జి.శ్రీను,ఎ.రామకృష్ణ,జి.వీరభద్రం,సింగం వెంకటేశ్వర్లు,మల్లయ్య, వి.కొండయ్య, సర్వర్,పూర్ణ,ఎస్.నాగరాజు,కె.బాల,డి.రాంబాబు,గిరి,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర్లకు ఉత్తమ కార్మికుడిగా అవార్డు



**గార్ల: డిసెంబర్ 23,** గార్ల మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కట్ల వెంకటేశ్వర్లు ఉత్తమ కార్మికుడిగా అవార్డు అందు కున్నారు. సత్తుపల్లి సింగరేణి లో 29 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న వెంకటేశ్వర్లు కు సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మైనింగ్ నుండి అత్యధిక శావల్ ట్రిప్ ఇచ్చినందుకు ఉత్తమ కార్మికునిగా అవార్డును ప్రధానం చేశారు.ఉత్తమ అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లకు పిన రెడ్డిగూడెం గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలి

### ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, ఎం.పి.డి.వో. శ్రీవాణి



**చెన్నారావుపేట:23 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, జల్లి గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకుల కు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగా హన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు:ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు బ్యాంక్ లావాదేవిల పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని జల్లి గ్రామ ప్రజలకు కల్పించిన శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలను మా మండలంలో మరిన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమే అన్నారు.అనంతరం యు.బి.ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం చెన్నారావుపేట ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్ మాట్లాడుతు :సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వీరన్న, సి.సి. మంజూల మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.లు సుజాత, అనిత, లక్ష్మి, సి.ఎ.లు పూజశ్రీ, నాగ జ్యోతి, తిరుపతి సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



### దివ్యాంగుడైన నన్ను ఆదుకోండి

### జాటోత్ నవీన్

**గార్ల :డిసెంబర్ 23,** గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన దివ్యాంగుడు (మూగవాడు) జాటోత్ నవీన్ నాయక్ తన తండ్రి జాటోత్ కృష్ణ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం పొందారు. తండ్రిని కోల్పోయి అన్ని విధాల ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తనను ప్రభుత్వం ఆదుకోవాలని, శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎండోమెంట్ ద్వారా తనకు టెంట్ హౌస్, కిరాణా షాపులకు అద్దెకు తీసుకునేందుకు అనుమతి ఇప్పించి ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

## శ్రీ మఠం హుండీ ఆదాయం లెక్కింపు



**మంత్రాలయం :డిసెంబర్ 23: :** మంత్రాలయంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం డిసెంబర్ నెల కు సంబంధించిన 25 రోజుల హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఇందులో భాగంగా నోట్ల రూపంలో 3,46,84,817 రూపాయలు,కాయిన్స్ 9,19,780,మొత్తం ఆదాయం 3,56,04,597 రూపాయలు. బంగారం 64 గ్రాములు 100 మిల్లీ గ్రాములు,వెండి 1900 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ తెలిపారు.

## జీలకుంటలో వీరంగం సృష్టిస్తున్న కోతులు కుక్కలు పట్టించుకోని అధికారులు





**ఓదెల :డిసెంబర్ 23**

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కుక్కలు, కోతులు వీరంగం సృష్టిస్తున్నాయి. గ్రామంలో విపరీతమైన కోతులు, కుక్కలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంటి వద్ద నుండి బయటికి వెళ్దామంటే వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు. పెంకుటిల్లుల పైన కోతులు అనేక నష్టాలకు గురి చేస్తున్నాయని అన్నారు. కావున స్థానిక అధికారులు చొరవ చూపి కుక్కల కోతుల నుండి రక్షించాలని స్థానికులు ప్రజలు కోరారు.

## బెజ్జూర్ అటవీ ప్రాంతంలో పులుల సంరక్షణ కొరకు ఎఫ్బి ఓలకు శిక్షణ కార్యక్రమం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 23,** తెలంగాణ ఫారెస్ట్ అకాడమిక్ హైదరాబాదులోని దూలపల్లి లో శిక్షణ పొందుతున్న 36 బ్యాచికిచెందిన 58 మంది ఎఫ్బి ఓ లు సోమవారం బెజ్జూర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమిక్ అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎఫ్బి ఓలకు పులుల సంరక్షణ, కదలికలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం పులుల ట్రాకింగ్ విధానం, అడుగుముద్రల నిర్ధారణ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్ట్ డైరెక్టర్ రామ్మోహన్, డిఆర్ఓ శ్రవణ్ కుమార్, మరియు 58 మంది ఎప్ బి ఓ లు ఉన్నారు.

## యదేచ్ఛగా ఇసుక రవాణా,మరియు అంబేద్కర్ సృజలస్రవంతి ప్రాణహిత చేవెళ్ల కాలువ మట్టి (మట్టి )మొరం అనుమతులు లేకుండా తరలింపు,....

### నిద్రమత్తులో అధికారులు.... ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుకాసురులు... పట్టపగలే తరలిస్తున్న చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు......





**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 23,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్( టి) నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, మండలాల లోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది.సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టక పోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వార్ధ నది తాటి పల్లి నుండి అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించు కోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కౌటాల మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన వార్ధ నది నుండి, ఆసిఫాబాద్,కాగజ్ నగర్,దహెగాం,బెజ్జూరు, చింతల మానేపల్లి, సిర్పూర్, మండలాల వాగుల నుంచి వ్యాపారులు ఇసుకను మండలాల లోని సిమెంటు ఇటుకల తయారికి వాడుకొని సొమ్ము చేసుకుంటున్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ 136జయంతి సందర్బంగా.... గోండాయి పేట్ లో గణిత దినోత్సవ కార్యక్రమం....



**కౌటాల :డిసెంబర్ 23:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని గుండాయిపెట్ జెడ్పి హెచ్ఎస్ పాఠశాల లో సోమవారం శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం ను ప్రధానోపాధ్యాయులు జి నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నిత్యజీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను, పిల్లలు గణితం పట్ల పెంపొందించుకోవలసిన ఆసక్తిని మరియు శ్రీనివాస రామానుజన్ నిరుపేద కుటుంబంలో పుట్టి, ప్రపంచ%శీ% గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన తీరును కొనియాడారు. అనంతరం నిర్వహించిన గణిత మేల విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ గుండాయిపేట గణిత ఉపాధ్యాయులు జే మనోహర్ ని సన్మానించారు. గ్రామంలోని ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఎల్బీనగర్: డిసెంబర్ 23** ఎల్.బీ.నగర్ నియోజకవర్గం గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో నిర్మిస్తున్న టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ స్థితిగతులను సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం పరిశీలించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వెయ్యి పడకలతో జీ ప్లస్13గా మొత్తం 14 ఫ్లోర్లలో ఎల్.బీ.నగర్ టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.900 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులు చేస్తున్న ఎల్ అండ్ టీ కంపెనీ, నిర్మాణ డిజైన్ రూపొందించిన ప్రముఖ ఆర్కిటెక్ట్ కంపెనీ ఆస్కార్, పొన్ని ఆర్కిటెక్ట్స్ పనుల నాణ్యతను పరిశీలనకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంపెనీ.. బ్యూరో వెరిటాస్ ప్రయివేట్ లిమిటెడ్ ను నియమించడం జరిగిందన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించం కోసం నిర్మిస్తున్న ఈ హాస్పిటల్ నిర్మాణం నాణ్యతలో ఎక్కడ రాజీపడకుండా అత్యాధునిక సాంకేతికతో నిర్మాణ పనులు వేగంగా సాగాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, ఎస్వీ కృష్ణ ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, నియోజికవర్గ అధ్యక్షులు శివకుమార్ లతో పాటు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా,మదనపురం జిల్లా పరిషత్ పాఠశాలలో శుద్ధ జల వితరణ



**వనపర్తి జిల్లా, మదనాపురం :డిసెంబర్ 23, :** వనపర్తి జిల్లా దేవరకద్ర నియో జకవర్గం మదనాపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుద్ధ జల వితరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి. పేద విద్యార్థుల నీటి దాహర్తిని తీర్చడానికి శుద్ధ జల వితరణ కు ముందుకు వచ్చిన కీర్తిశేషులు జన్ను శాంతమ్మ, వెంకటమ్మ, చెన్నయ్య ల జ్ఞాపకార్థంతో.. వాళ్ల కుటుంబ సభ్యులు ఒక లక్ష 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు విద్యా వైద్య రంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మొదటి రోజే యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి సి డి సి చైర్మన్, చంద్రశేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,మండల ప్రెసిడెంట్ గజ్జల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఘనంగా చిల్డ్రన్స్ సెమీ క్రిస్మస్ వేడుకలు

### ఇవాంజెలిస్ట్ వి మధు ఫాల్సన్



**గరిడేపల్లి : డిసెంబర్ 23,** రామచంద్రపురం అంబేద్కర్ కాలనీలో సోమవారం రాత్రి ఫాస్టర్ వి మధు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సంఘ పెద్దల సహకారంతో చిల్డ్రన్స్ లతో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫాస్టర్ వి మధు ఫాల్సన్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు మనిషి రూపంలో ఈ భూమిపై జన్మించడం జరిగింది అని ఆ ఏసుక్రీస్తు బోధించిన బోధనల ప్రకారం ప్రతి ఒక్కరు కూడా తన పొరుగు వారి పట్ల ప్రేమ కలిగి ఒకరినొకరు ప్రేమతో అప్యాయత అనురాగంతో గౌరవించుకుంటూ నడుచుకోవాలి అనేది దేవుని యొక్క సందేశం అని ఇవాంజెలిస్ట్ మధు పాల్సన్ తెలియపరిచారు. అనంతరం కేక్ కట్ చేసి వీధులలో సందడి చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ ఇవాంజెలిస్ట్ మాతంగి స్వామిదాసు, బరిగెల శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టు బ్రదర్ బరిగెల విజయ్ రణపంగ శ్రవణ్ అంబేద్కర్ పూలే, బరిగెల తిర్పమ్మ, పోలె సత్యం, బక్కమ్మ, ముత్తమ్మ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీ.వీ. సేవలు చిరస్మరణీయం

కరీంనగర్, డిసెంబర్, 23 భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయవాది, పాత్రికేయుడు, బహుభాషా కోవిదుడు, తొలి తెలుగు ప్రధాని, మన జిల్లా వాసి కావడం, మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మరియు బ్రాహ్మణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సంస్థ కార్యాలయంలో పీవీ నరసింహారావు ఇరవైయవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ పి.వి. నరసింహారావు 1991లో మనదేశ ఆర్థిక సంక్షోభ సమయంలో వివిధ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టి దేశం దివాలా తీయకుండా రక్షించిన మహనీయుడని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పామరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది దయాల ఓం ప్రసాద్, ఉద్యమకారులు గోపికృష్ణ, ప్రేమ్ చందర్ రావు, జి సత్యనారాయణ రెడ్డి, సంపత్ కుమార్, సత్యనారాయణ రాజు, గడప కోటేశ్ కుమార్ తదితరులు పాల్గొని పి.వి. కి ఘనంగా నివాళులు అర్పించారు.

# గంటలో పెళ్లి నాకు ఈ పెళ్ళి ఇష్టం లేదని పోలీసులకు ఫోన్ చేసిన యువతి

### పోలీసులు వచ్చేసరికి మరో అబ్బాయితో యువతి పరారు



**వికారాబాద్ డిసెంబర్ 24 బంట్వారం :** గంటలో పెండ్లి అనగా, అమ్మాయికి ఆ వివాహం ఇష్టం లేదు ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పే ధైర్యం లేదు ఏం చేయాలో తెలియని అ యువతి నాకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారు. ఎలాగైనా ఆపండి అంటూ పోలీసులకు ఫోన్ చేసిన ఘటన వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తొర్ మామిడి గ్రామంలో చోటుచేసుకుంది.ఓ మైనార్టీ కుటుంబానికి చెందిన ఓ యువతికి ఇష్టం లేని ఓ అబ్బాయితో ఇరు కుటుంబాల పెద్దలు ఆదివారం సాయంత్రం 6 గంటలకు పెండ్లి మూహుర్తం ఖరారు చేశారు.అందరూ పెళ్ళి ఏర్పాట్లలో బిజీగా ఉండగా మీరు ఎలాగైనా నా పెళ్లి చేస్తారనుకున్న ఆ యువతి నాకు ఇష్టం లేకుండా బలవంతంగా పెళ్లి చేస్తున్నారని బంట్వారం పోలీసులకు ?కు ఫోన్ ఫోన్ చేసి విషయం చెప్పడంతో హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకున్న ఎస్సై శ్రీశైలం యాదవ్,అమ్మాయి మేజర్ అయినందున బలవంతంగా పెండ్లి చేయవద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.అమ్మాయి ఎక్కడ అని కుటుంబ సభ్యులను అడగగా ఇక్కడే అసలు విషయం బయట పడ్డట్టు సమాచారం ఇది ఇదివరకే వారి బంధువుల అబ్బాయితో ఎంగేజ్మెంట్ చేశారు. అప్పటినుండి ఆ అబ్బాయితో పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది ఇంతలోనే అమ్మాయి కుటుంబ సభ్యులకు ఏమైందో తెలియదు కానీ అబ్బాయితో పెళ్లి చేయడం మాకు ఇష్టం లేదని మరో అబ్బాయి తో అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లి నిశ్చయించి ఆదివారం సాయంత్రం పెళ్లి పెట్టుకోవడంతో అమ్మాయికి మాత్రం ఈ పెళ్లి ఇష్టం లేదు ఎలాగైనా తను ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టిన అమ్మాయి ఈ పెళ్లి ఇష్టం లేదని పోలీసులకు సమాచారం ఇచ్చి ఎంగేజ్మెంట్ అయిన అబ్బాయితో వెళ్లిపోయినట్టు సమాచారం

# లగచర్ల రైతులను పరామర్శించిన డీకే అరుణ

**- రైతులకు కంపెనీలు కాదు వారు నమ్ముకున్న భూములు ముఖ్యం**

**- కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఒక్కడికే కాదు - ఓ ఎంపి గా నాకు బాధ్యత ఉంది - ఎంపి డీకే అరుణ**



**వికారాబాద్ డిసెంబర్ 24 కొడంగల్ :** మీకు నేనున్నా రైతులెవరూ భయపడొద్దు' అని లగచర్ల పరిసర ప్రాంత ఫార్మా బాధిత రైతులకు మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ భరోసా ఇచ్చారు.ఒక ప్రైవేట్ కంపెనీ కోసం అమాయక రైతులను ఇబ్బందులకు గురి చేయడం చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయని చెప్పారు. కొడంగల్‌పై రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేగా ఎంత బాధ్యత ఉందో.. మహబూబ్‌నగర్ ఎంపీగా తనకు అంతే బాధ్యత ఉందని వివరించారు. ఈ మారుమూల గ్రామాల్లో ఫార్మా పెడితే ఇక్కడి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల,తో పాటు పరిసర గ్రామాల ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా ఉద్యమించి జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయిన రైతులను డీకే అరుణ పరామర్శించారు. ఈ సందర్భంగా లగచర్ల గ్రామాన్ని సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు.ఇచ్చిన మాట ప్రకారం లగచర్ల బాధిత రైతులను పరామర్శించగా.కలెక్టర్ పై దాడి సంఘటన ను రైతులను అడిగి తెలుసుకున్నారు. అరెస్ట్ చేసిన పరిస్థితులు..పోలీసులు వ్యవహరించిన తీరు ఎంపీ అరుణకు చెప్పుకుని రైతులు కన్నీరు పెట్టుకున్నారు.లగచర్ల ఉదంతం తీవ్ర ఆవేదనకు గురి చేసింది.లగచర్లతో పాటి పరిసర తండాలలో భూములు సేకరించి ఫార్మా పెట్టాలని చూశారు. ఆరోజు ఘటన తర్వాత అధర్మంగా రాత్రికి రాత్రి దాడులు చేసి భయపెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గమని డీకే అరుణ అన్నారు.ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా? అరెస్టులు చేసిన మా భూములు ఇవ్వబొమని పట్టుదలతో ఉన్నారని రైతులను అభినందించారు. రైతుల అభిప్రాయాలూ గౌరవించాలని..భూములు లక్కోవడం సరికాదని స్పష్టం చేశారు. ఫార్మా ఇండస్ట్రీ ముఖ్యం కాదని..వారు నమ్ముకున్న భూములు ముఖ్యమని గుర్తించాలని రేవంత్ రెడ్డికి సూచించారు.భూములు ఇవ్వమన రైతులను కొట్టి పీడించిన తీరు సహించ రానిది. ఒక ప్రయివేట్ కంపెనీ కోసం అమాయక రైతులను ఇబ్బందులు ఇబ్బంది పెట్టడం చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. ఒక ప్రయివేట్ కంపెనీ కోసం నీకు ఓట్లేసిన గెలిపించిన రైతులను కొట్టిస్తారా?' అంటూ రేవంత్ రెడ్డిపై ఎంపీ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 57 మందిలో 24 మంది విడుదలవగా..మరో 15 మందికి కూడా బెయిల్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లగచర్ల రైతులను కలుస్తానంటే అడ్డుకున్నారు. ఇక్కడి రైతులు..వారి తరపున పోరాడుతున్న నా పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరం అని పేర్కొన్నారు. ఇక్కడికి నేను వస్తే ప్రభుత్వానికి ఎందుకు అంతా భయమో అర్థం కాలేదని సందేహం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



**కొల్లాపూర్ డిసెంబర్ 23:** పెద్దకొత్తపల్లి మండలం వెన్న చర్ల గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించిన ఉపాధ్యాయులు బదిలీ అయిన ఉపాధ్యాయులను వెన్న చర్ల గ్రామ మాజీ సర్పంచ్ రాధ బాలస్వామి సాలువ పూలమాలతో సత్కరించారు. మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే దక్కుతుంద అన్నారు.ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమాదేవి మాట్లాడుతూ గ్రామంలో వృత్తిని నిర్వహిస్తున్న సందర్భంగా ఏ సమయంలో మాకు ఎలాంటి సహకారం అయిన అందించిన పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి గ్రామ మాజీ సర్పంచ్ డి రాధ బాలస్వామి మాజీ ఎంపిటిసి బి రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ బీరంభాస్కర్ రెడ్డి , గ్రామ పెద్దల సహకారం ఎప్పటికి వెలకట్ట లేనిది అని అన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంటి పిల్ల రాముడు,జడ్.పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు రాము ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకిషోర్,ఉపాధ్యాయులు ఏ శంకర్, జెట్టి కుర్మయ్య వంగూరి స్వామి బైని రవి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన - షీ టీం ఇన్చార్జ్ నర్సింలు




**వికారాబాద్ డిసెంబర్ 24 కుల్క చర్ల :** సైబర్ నేరగాళ్ల పట్ల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం ఇన్చార్జ్ నర్సింలు బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, సోమవారం నాడు కుల్కచర్ల మండలం పుట్టాపాడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నన్ను తెలిపిన షీ టీ ఇన్చార్జి నర్సింలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, మహిళ పై జరుగుతున్న నేరాలు,నిర్భయ చట్టం ,పి.ఓ.సి.ఎస్.ఓ ఆక్ట్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.అత్యవసర సమయంలో 100డైయల్ షీటీ%శీ% నం -181.సంప్రదించలన్నారు.మీ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు.ఏర్పాటు చేసుకోవాలి.18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు బాల్య వివాహాలు.చేయడం నేరం అన్నారు.బాలకార్మికవ్యవస్థ.చదుకునే పిల్లలతో పని చేయించడం చట్టరీత్య నేరం ఆలా ఎవరైనా పని చేయిస్తే వారి పై చెర్యలు తప్పవు అన్నారు. అదే విదంగా కమ్యూనిటీ పోలిసింగ్,మానవ అక్రమ రవాణా,మద్యపాన నిషేధం,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ క్రైమ్స్ నేం : 1930 వాటి పై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అజ్మాతుల్ల,షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి, ఉపాధ్యాయ బృందం. విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి



**కొల్లాపూర్ డిసెంబర్ 23:-** కొల్లాపూర్ మండలం పరిధిలో గల చెంచుగూడాలలో చెంచు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ: కొల్లాపూర్ మండల పరిధిలో చెంచు గూడాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆదివాసీలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, మరియు విద్యుత్ సౌకర్యం, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో పోడు భూముల హక్కు పత్రాలు పొందిన వారినే ఆ భూములలో వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని ఎమ్మార్వోను కోరారు. లేనియెడల చెంచు గిరిజనులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు ఏ వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు జల్లాపురం సురేందర్, మొల్ల చింతలపల్లి మాజీ సర్పంచ్ (ఆదివాసి) వెంకటస్వామి, గిరిజన సంఘం నాయకులు సేవ్య నాయక్, మహేష్ మల్లయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపనులనిర్మాణాలనుపూర్తి చేయాలి

### 16వవార్డు కౌన్సిలర్ సిబ్బది నరసింహ్మా రావు



**కొల్లాపూర్ డిసెంబర్ 23 :-** అభివృద్ధి పనుల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని 16వ వార్డు కౌన్సిలర్ సిబ్బదినరసింహ్మా రావు సూచించారు. సోమవారం కొల్లాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డులో జరు గుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్ సిబ్బదినరసింహ్మా రావు సందర్శించి పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పురపాలక అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం, పట్టణ కౌన్సిలర్లు షేక్ రహీం పాషా, మేకల శిరీష కిరణ్ యాదవ్ , అశోక్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నుఅవమానించడం దేశస్వరూపానికే అవమానం

**అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి - దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**





**కొల్లాపూర్ డిసెంబర్ 23:** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరచడం భారతదేశ స్వరూపానికె అవమానకరమని, కేంద్ర హోం మత్రిఅమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించినందుకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన తెలిపారు .నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అవమానపరిచే వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదివిని రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.అంబేద్కర్‌ను అవమానించడంభారతదేశస్వరూపానికేఅవమానకరమన్నారు. దేశ ప్రజలకుబేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కి హైకోర్టు లో ఊరట



**వికారాబాద్ డిసెంబర్ 24 కొడంగల్ :** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,కి తెలంగాణ హైకోర్టు లో భారీ ఊరట లభించింది.బొంరాస్‌పేట పీఎస్ లో నమోదైన కేసులో సోమవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్లలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కొరకు లగచర్ల గ్రామానికి ప్రజాభిప్రాయ సేకరణ కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వచ్చారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. అయితే కలెక్టర్‌పై దాడికి దిగేలా ప్రజలను రెచ్చగొట్టిన వ్యక్తి.. పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు సురేశ్ అని పోలీసులు స్పష్టం చేశారు.ఈ దాడి జరిగే సమయానికి ముందు పట్నం నరేందర్ రెడ్డితో పదుల సంఖ్యలో పోన్ కాల్ చేసి సురేశ్ మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలోనే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. లగచర్ల దాడి ఘటనలో ఇప్పటికే బెయిల్‌పై బయటకు వచ్చిన నరేందర్‌రెడ్డిపై.. లగచర్ల ఘటనకు ముందే బొంరాస్‌పేటలో ఆయనపై మరో కేసు నమోదైంది. ఈ కేసులో తనను అరెస్టు చేయకుడా బెయిల్ ఇవ్వాలని నరేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ మంజూరు చేయడంతో పాటు విచారణకు సహకరించాలని పట్నం నరేందర్ రెడ్డి, కి హైకోర్టు ఆదేశించినట్టు తెలిపారు.

# పేదలసొంతింటికల ఇందిరమ్మరాజ్యంతోనేసాధ్యం

**అర్హులైనప్రతిఒక్కరికిఇందిరమ్మఇల్లుమంజూరు - మొలచింతలపల్లి మాజీ సర్పంచ్ కొమ్మరాజు యాదవ్**



**కొల్లాపూర్ డిసెంబర్ 23 :-** రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతుందని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మొలచింతలపల్లి మాజీ సర్పంచ్ కొమ్మరాజు యాదవ్ తెలిపారు. సోమవారం కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను మాజీ సర్పంచ్ కొమ్మరాజు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగడ్బందీగా ఇందిరమ్మ ఇల్లు సర్వేను చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు సర్వే డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామంలో అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇందిర ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వెన్న చర్ల గ్రామ పెద్ద చెరువుకు మహర్దశ

**మాజీఎంపీపీసూర్య ప్రతాప్ గౌడ్ చొరవతో మినీ ట్యాంక్ బండ్**

**ప్రణాళికలు సిద్ధం చేసిన నీటిపారుదల శాఖ అధికారులు**



**కొల్లాపూర్ డిసెంబర్ 23-** పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్న చర్ల పెద్ద చెరువుకు మహర్దశ పట్టింది. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేయించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుఆదేశాలమేరకుపెద్దకొత్తపల్లిమండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండలం వెన్న చర్ల గ్రామం పెద్ద చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తయారు చేయుటకుజిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు పెద్ద చెరువు కట్టను ఫీల్డ్ సర్వే చేసి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ ఈ ఈ నాగేశ్వరరావు,డి.ఈ బాలకృష్ణ, ఎ ఈ పూర్ణాచందర్ అధికారులు, గ్రామ మాజీ సర్పంచ్ రాధ బాలస్వామి, గ్రామ మాజీ ఎంపిటిసి డి రవికుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి,వంగూరి రామకృష్ణ వంగూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి అధ్యక్షులు బద్రు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23.** సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని 2020 లో అప్పటి ప్రభుత్వం టిఆర్ఎస్ ఆన్లైన్లో ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక చేసింది చాలామందికి చెక్ జనరేట్ అయి ఉన్నాయి 2024 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న కూడా ఇప్పటికీ సబ్సిడీ నిధులు జమ కాలేదు కాబట్టి అట్టి సబ్సిడీ నిధులు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర విద్యార్థి నాయకుడుఏ ఎన్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జిల్లాలోని మిషన్ భగీరథ లో పాల్వంచ మండలంలోని స్థానికులను గుర్తించి ఎంపిక చేయాలన్నారు లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికులకు సరైన టైంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ రాష్ట్ర నాయకులు నగేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ యువసేన జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయక్ పాల్వంచ మండల యువసేన అధ్యక్షులు విద్యాసాగర్ లక్ష్మీదేవి మండల యువసేన అధ్యక్షులు గణేష్ నాయక్ జిల్లా గౌరవ అధ్యక్షులు బిచా నాయక్ రాజా నాయక్ వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23.** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస–ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ –ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ –ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ–పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారుఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23.** పాల్వంచ పట్టణం మార్కెట్ ఏరియా లో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో సోమవారం నాడు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి తన మేధస్సుతో భారత దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాల పై ఎగురవేసిన గొప్ప గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ అని, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి గణిత శాస్త్రం మూల స్తంభం అని, ఆయన ఆలోచనలు ఫార్ములాలు అద్భుతమని, సంఖ్యలు కూడా మాట్లాడుతాయి అని నిరూపించిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు డి సత్య ప్రసాద్, జి స్వాతి ని ఘనంగా సన్మానించినారు.విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని విశేషముగా ఆకర్షించినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి స్వరూప జి రమాదేవి ఝాన్సీ కే మహేశ్వరి ఎస్ ప్రశాంతి శ్వేత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న కొత్తగూడెంలో సిపిఐ వసంతోత్సవ ర్యాలీ సిపిఐ జిల్లా నాయకులు జమలయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23.** కొత్తగూడెం భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వసంతోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు, కొత్తగూడెం పట్టణ సహాయ కార్యదర్శి కంచర్ల జమలయ్య తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ భారత దేశంలో వందేళ్ల చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ అని, స్వతంత్ర పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతర దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని తెలిపారు. వసంతోత్సవాల సందర్భంగా అన్నివార్డుల్లో జెండావిష్కరణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాలీకి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, జహీర్, ప్రభాకర్, ఎర్రబెల్లి శంకర్, నేరెళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రవణ్, ఇర్ఫాన్, నేరెళ్ల రమేష్, అజయ్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిగా తెలుగు ఖ్యాతిని దేశవిదేశాల్లో చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పి వి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23.** పాల్వంచ భారత దేశ ప్రధానిగా తెలుగు ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి పి.వి. నరసింహారావు అనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, బహుబాషా కోవిదులు తెలంగాణా ముద్దు బిడ్డ భారతరత్న, దివంగత పి.వి. నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం పాల్వంచ అయ్యప్పనగర్ లోని రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో పి.వి.చిత్ర పటానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పి.వి. నరసింహరావు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారన్నారు. పి.వి. ఆశయాలకనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కొత్వాల అన్నారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, నాయకులు చింతా నాగరాజు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, హెచ్. మధు, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, బాషబోయిన అశోక్, మాలోత్ కోటి నాయక్, గంధం నరసింహారావు, కటుకూరి శేఖర్, బలగం కొండల రావు, వెంకట రత్నం, అజిత్, వేణు, దానియేలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండి కెనాల్ నీటిని యాసంగి సాగుకు వెంటనే విడుదల చేయాలి



**హుజూరాబాద్, డిసెంబర్ 23:** హుజూరాబాద్ సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సోమవారం రోజున నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమై నారు మడులు ఎదిగినప్పటికీ రైతాంగం నాట్లు వేసుకోవాలంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వ యంత్రాంగం, కెనాల్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేద వారికి వెంటనే కేటాయించాలని, ఇది చేయకుండా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నప్పటికీ, ఉత్సవాలు జరుపుకుంటుంది తప్ప ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, పూర్తిస్థాయిలో అమలు చేయడంపై దృష్టి పెట్టకపోవడం సరైంది కాదన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల సర్వే తో కాలం వెళ్లదీసే కార్యక్రమం చేపడుతుందని, దీనిలో సర్వే ఎంటర్ చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వస్తున్నాయని ఆరోపించారు.

ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడకుండా, ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా, నిరంతరం( బి ఆర్ ఎస్) పార్టీ, కేటీఆర్, కెసిఆర్ సమస్యలు ఉన్నట్లు, వారి కోసమే పని చేస్తున్నడూ అనే భావన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుంది. కావున ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ ఎమ్మెల్యే గెలవలేదులే అనే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించడం లేదని, ఆరోపించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజులలో మండల ప్రజా సమస్యలనే పోరాటాలు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం హుజూరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, దొడ్డ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ స్థితి గతిని మార్చిన ఘనత మాజీ ప్రధాని పీవీ దే...

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు...



**కోరుట్ల , డిసెంబర్23:** భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి తెలుగు ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు అని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నుండిఅప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం దేశంలోని బంగారాన్ని సైతం విదేశీ బ్యాంకుల్లో కుదవ పెట్టగా ఆ పరిస్థితుల నుండిదేశాన్ని గట్టెక్కించిన గొప్ప మహానుభావుడు పీవీ నరసింహారావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈరోజు మాజీ ప్రధానమంత్రి శ్రీ పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు దేశ ఆర్థిక రంగ సంస్కరణలకు ఆద్యుడు అయిన పీవీ నరసింహారావు మన తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత మ్యాకల నర్సయ్య మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఏం బేరి సత్యనారాయణ వాసం అజయ్ తెడ్డు విజయ్ చిట్యాల అశోక్ యూటుబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరబద్రియ రాష్ట్ర కమిటీ కుల సంఘం క్యాలెండర్లు ఆవిష్కరణ



**రాజన్నసిరిసిల్ల డిసెంబర్ 23.**
వీరబద్రియ రాష్ట్ర కమిటీ కుల సంఘం క్యాలెండర్లు బోయిన్పల్లి వినోద్ కుమార్ చే పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాజీ జిల్లా పరిషత్ న్యాల కొండ అరుణ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులొచ్చే క్యాలెండర్లు ఆవిష్కరణ రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణ వీరభద్రయ కుల సంఘం అధ్యక్షులు మరియ%వీదీజ% సంచార జాతుల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల దేవరాజ్ ఆధ్వర్యంలో రిలీజ్ చేయడం జరిగినది.గత ప్రభుత్వంలో ఎంబీసీ వర్గానికి చెందిన పిల్లలకు గౌరవనీయులు బోయిన్పల్లి వినోద్ కుమార్ సారు ఈ వర్గ పిల్లలకు చదువు విషయంలో గురుకులాలు నేరుగా సీట్లు ఇవ్వడం జరిగినది అందుకుగాను బోయిన్పల్లి వినోద్ కుమార్ సార్ సేవలుసార్ ని మర్చిపోను అని చెప్పి తెలియజేయడం జరిగినది ఇట్లు వీరబద్రియ పట్టణ అధ్యక్షులు సిరిసిల్ల మరియు ఎంపీసీ సంచార జాతుల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల దేవరాజ్ తెలిపారు

## సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్...



**కోరుట్ల , డిసెంబర్23:** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో విలేకరుల సమావేశం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి గారికి క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బ తిశారంటూ సీఎం వ్యాఖ్యల పై అల్లు అర్జున్ ఏదరు దాడి చేయడం తగదని వ్యాఖ్యనించారు.అస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్ ను పారామర్శించెందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ పేర్కొనడం హాస్యపదమన్నారు.రేవతి కుటుంబం పై కనీస సానుభూతి కూడా అయన చూపించ లేదను ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆ కుటుంబనికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని అని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ %×% వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపల్లి గణేష్,బైండ్ల శ్రీకాంత్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేష్,సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి వ్యవహారం

### క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన కెసిఆర్, హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబర్23:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## చిత్రసీమ దిగ్గజం బెనగల్ కన్నుమూత

**ముంబై,డిసెంబర్23:** భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనెగల్‌గా ప్రఖ్యాతిగాంచిన బెనగళ్ల శ్యామ్‌సుందరరావు హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు. మరో సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్‌ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది.

# వారికి ఓ విజన్ లేదు.. సీఎం అభ్యర్థి లేరు.. బీజేపీ విమర్శలకు కేజ్రీవాల్ కౌంటర్



**హైదరాబాద్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజధానిలో రాజకీయాలు వేడెక్కాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. అరోప్ పత్ర పేరిట ఆప్ ప్రభుత్వంపై బీజేపీ రెండు రోజుల క్రితం తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అసమర్థ ప్రభుత్వమని బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. ఈ మేరకు బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీపై బీజేపీకి ఎలాంటి విజన్ లేదని.. తనను ఎలా వేధించాలో మాత్రమే తెలుసునని వ్యాఖ్యానించారు. 'ఈ ఎన్నికల కోసం బీజేపీకి ఎలాంటి అజెండా లేదు. ఇంత వరకూ సీఎం అభ్యర్థి కూడా లేరు. వారికి (బీజేపీ) నన్ను ఎలా వేధించాలి అన్న విషయం ఒక్కటి మాత్రం బాగా తెలుసు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. కాగా, ఆప్ ప్రభుత్వంపై అరోప్ పత్ర పేరుతో బీజేపీ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. 'ఢిల్లీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అసమర్థ ప్రభుత్వం. అందరికీ ఉచిత నీరు అని చెప్పారు. నేడు ప్రజలు ట్యాంకర్లకు వేలకు వేలు చెల్లిస్తున్నారు. ఢిల్లీని కాలుష్య రహితంగా మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ కాలుష్యం ఏ స్థాయిలో ఉందో మీరే చూడండి. అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. చివరికి వాళ్ల మంత్రులే కటకటాల పాలయ్యారు' అని అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. 'కేజ్రీవాల్‌జీ.. మీరు తరచుగా నంబర్ 1 అని చెబుతుంటారు. మీరు ఎందులో నంబర్ 1..? దేశంలోనే అత్యంత ఖరీదైన నీటిని మీ ప్రభుత్వం అందిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానుల్లో ఢిల్లీ నంబర్ 1. దేశంలోనే అత్యంత అవినీతిపరులైన మంత్రులు ఢిల్లీలోనే ఉన్నారు' అంటూ కేజ్రీవాల్‌పై అనురాగ్ ఠాకూర్ విమర్శలు గుప్పించారు.

# పేలిన స్కూల్ బస్సు టైరు.. గాలిలోకి ఎగిరిపడిన మెకానిక్



**బెంగళూరు:** రిపేర్ చేసిన స్కూల్ బస్సు టైరులోకి గాలి నింపుతుండగా అది పేలింది. దీంతో అక్కడున్న మెకానిక్ గాలిలోకి ఎగిరి పడ్డాడు. తలకు గాయమైన అతడ్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటకలోని ఉడిపి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 66లోని కోటేశ్వర్ సమీపంలో టైరు పంక్చర్ షాపు వద్ద 19 ఏళ్ల అబ్దుల్ రజీద్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం ఒక స్కూల్ బస్సు టైర్‌కు పంక్చర్ అయ్యింది. కాగా, మెకానిక్ అబ్దుల్ ఆ స్కూల్ బస్సు టైర్‌కు రిపేర్ చేశాడు. అనంతరం టైర్‌లోకి గాలి నింపసాగాడు. అయితే ఉన్నట్టుండి ఆ టైరు పేలింది. ఆ సమయంలో అక్కడ నుంచి కదలబోతున్న అబ్దుల్ ఒక్కసారిగా గాలిలోకి ఎగిరిపడ్డాడు. తలకు గాయమైన ఆ యువకుడ్ని సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఇటుక బట్టీ గోడ కూలి.. నలుగురు చిన్నారులు మృతి



**చండీగఢ్:** నిద్రిస్తున్న పిల్లలపై ఇటుక బట్టీ గోడ కూలింది. ఈ సంఘటనలో నలుగురు చిన్నారులు మరణించారు. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉందని పోలీసులు తెలిపారు. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుడానా గ్రామంలోని ఇటుక బట్టీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి తమ పిల్లలతో కలిసి అక్కడ నిద్రించారు. అయితే ఇటుక బట్టీ గోడ కూలి వారిపై పడింది. ఈ సంఘటనలో నలుగురు పిల్లలు మరణించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను మూడు నెలల చిన్నారి నిషా, ఐదేళ్ల నందిని,
తొమ్మిదేళ్ల వయస్సున్న సూరజ్, వివేక్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన గౌరి అనే ఐదేళ్ల బాలిక పరిస్థితి విషమంగా ఉందని తెలి పారు. హిసార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఐదుగురు చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లా బాదవ్ గ్రామానికి చెందినవారని పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఒక్కటైన నిస్సాన్, హోండా.. ప్రకటన చేసిన రెండు కంపెనీలు




**టోక్యో:** జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ కంపెనీలు ఇప్పుడు ఒక్కటయ్యాయి. నిస్సాన్, హోండా కంపెనీలు జతకలి శాయి. ఈ విషయాన్ని ఆ కంపెనీలు ఇవాళ సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడించాయి. ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా చేశాయి. నిస్సాన్ అలియన్స్ సభ్యుడు మిత్‌సుబిషి మోటార్స్ కూడా ఈ కలియికకు అంగీకరించింది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటోమేకింగ్ కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఆ రెండు కంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మైబ్ మాట్లాడుతూ.. జాయింట్ హోల్డింగ్ కంపెనీ కింద హోండా, నిస్సాన్ తమ ఆపరేషన్స్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. తొలుత హోండా కంపెనీ ఈ కొత్త మేనేజ్మెంట్‌ను లీడ్ చేయనున్నది. రెండు కంపెనీలకు చెందిన సూత్రాలు, బ్రాండ్ ఇమేజ్‌లను కాపాడుకోనున్నారు. జూన్ వరకు మరోసారి అగ్రిమెంట్‌పై ప్రకటన చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 2026 నాటికి డీల్ పూర్తి అవుతుందన్నారు. జపాన్‌కు చెందిన టోయోటా కంపెనీతో పాటు జర్మనీకి చెందిన ఫోక్స్‌వాగన్ కంపెనీకి .. ఇక త్వరలో కొత్త కంపెనీ పోటీ ఇవ్వనున్నది.

# పోలీసులు కేసు నమోదు చేయట్లేదని.. సెల్ టవరెక్కి ఆటో డ్రైవర్ హల్‌చల్



**నల్లగొండ :** పోలీసులు కేసు నమోదు చేయట్లేదని చెప్పి ఓ ఆటో డ్రైవర్ సెల్ టవరెక్కి హల్ చల్ సృష్టించాడు. ఈ ఘటన కట్టంగూర్ మండల పరిధిలోని అయిటిపాముల జాతీయ రహదారి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కట్టంగూర్ మండలం చెరువు అన్నారం గ్రామానికి చెందిన చిలుముల చింతాలు వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. రెండు రోజుల క్రితం నకిరేకల్ గాయపరిచారు.

# ఉదయం లేవగానే మడమలు నొప్పిగా ఉంటున్నాయా..? అయితే ఇలా చేయండి..!

**హైదరాబాద్:** చాలా మందికి ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలి మడమలు లేదా పాదాలు నొప్పిగా ఉంటాయి. కొందరికి ఈ నొప్పులు చలికాలంలో ఇంకా ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ నొప్పులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ పలు సూచనలు పాటిస్తే ఈ నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. పలు సహజసిద్ధమైన పద్ధతుల్లోనే కాలి మడమలు లేదా పాదాల నొప్పులను తగ్గించుకోవచ్చు. అందుకు పాటించాల్సిన సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. పాదాలు లేదా మడమల నొప్పి వచ్చేందుకు ఒక ప్రధాన కారణం ఉంటుంది. అదేమిటంటే.. కాలి వేళ్లను, మడమలను కలిపే కణజాలం ఒత్తిడికి గురైనా లేదా ఎక్కువగా సాగినా కూడా ఈ నొప్పి అనేది వస్తుంది. అనేక కారణాలు..పాదాలపై పదే పదే ఒత్తిడిని కలగజేస్తే ఈ విధంగా కణజాలం సాగే అవకాశాలు ఉంటాయి. అలాగే ఎక్కువ సేపు నిలబడడం, మరీ ఎక్కువగా వాకింగ్ లేదా రన్నింగ్, జాగింగ్ వంటివి చేయడం, సరైన షూస్ లేదా చెప్పులను ధరించకపోవడం వల్ల పాదాలపై, మడమలపై ఒత్తిడి పడుతుంది. దీంతో అక్కడ ఉండే కణజాలం



వాపులకు గురవుతుంది. సాగుతుంది. దీని వల్ల పాదాలు లేదా మడమల్లో నొప్పులు వస్తాయి. అలాగే హై హీల్స్ ఉన్న చెప్పులను ధరించడం, అధిక బరువు ఉండడం వల్ల కూడా ఈ నొప్పులు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. విశ్రాంతి అవసరం..అయితే ఈ నొప్పులు ఉన్నవారు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి. పాదాలు లేదా మడమల నొప్పులు పూర్తిగా తగ్గే వరకు విశ్రాంతి అవసరం. లేదంటే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. దీంతో నొప్పులు మరీ ఎక్కువవుతాయి. అప్పుడు మరీ ఇబ్బందిగా ఉంటుంది. నడవడం కూడా కష్టంగా ఉంటుంది. కనుక ఈ తరహా నొప్పులు ఉన్నవారు కచ్చితంగా విశ్రాంతి తీసుకోవాలి. పాదాలకు విశ్రాంతిని ఇవ్వాలి. తేలికపాటి నడక అయినా సరే వద్దు. అలా చేయడం కూడా మంచిది కాదు. పూర్తిగా విశ్రాంతిని ఇవ్వాలి. దీంతో త్వరగా నొప్పుల నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది. ఆవనూనెతో మసాజ్..మార్కెట్‌లో పాదాలను సున్నితంగా ఉంచే పాదరక్షలు లేదా షూస్ లభిస్తున్నాయి. వాటిని ధరించాలి. దీంతో పాదాలపై భారం పడకుండా ఆపవచ్చు. దీని వల్ల కూడా నొప్పులు తగ్గుతాయి. అలాగే కాస్త ఆవనూనెను వేడి చేసి రాత్రి పూట పాదాలకు మర్దనా చేయాలి. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది. మరుసటి రోజు ఉదయం వరకు నొప్పులు తగ్గిపోతాయి. ఇలా పూర్తిగా కోలుకునే వరకు చేయాలి. నొప్పులను తగ్గించడంలో ఆవనూనె ఎంతగానో పనిచేస్తుంది. పాదాలు సాగేలా చేసే వ్యాయామాలు లేదా యోగా చేయాలి. దీని వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ తరహా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సూచనలను పాటించడం వల్ల పాదాలు లేదా మడమల నొప్పులను సులభంగా తగ్గించుకోవచ్చు.

# 11 రోజుల పాటు డిజిటల్ అరెస్ట్.. 30 లక్షలు మోసపోయిన మహిళ



**బెంగుళూరు:** బెంగుళూరుకు చెందిన 46 ఏళ్ల మహిళ.. డిజిటల్ అరెస్టు గురైంది. 11 రోజుల పాటు సైబర్‌నేరగాళ్లు ఆమెను వేధించి.. 30 లక్షలు కాజేశారు. బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసి.. ఆ సొమ్మును సైబర్ మోసగాళ్లకు ఆమె ట్రాన్స్‌ఫర్ చేసింది. సీబీఐ, ముంబై పోలీసు శాఖ నుంచి ఫోన్ చేస్తున్నట్లు ఆ మహిళను సైబర్‌నేరగాళ్లు బెదిరించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆ మహిళకు డిసెంబర్ 3వ తేదీన 10.45 నిమిషాలకు ఐవీఆర్ ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి, 9 బటన్ నొక్కాలన్నారు. లేదంటే నెంబర్‌ను డిస్‌కనెక్ట్ చేసి, బ్యాంక్ అకౌంట్లు సీజ్ చేస్తామని బెదిరించారు. ముంబైలో తీసుకున్న సిమ్ కార్డు నెంబర్‌తో వేధింపులు మెసేజ్‌లు చేశారని, ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యిందని, పంత్ నగర్ పోలీసు స్టేషన్‌కు కాల్‌ను ఫార్వర్డ్ చేస్తున్నట్లు ఫోన్‌లో ఆమెను బెదిరించారు. మరో వ్యక్తి తాను పంత్ నగర్ పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అని చెప్పి ఫోన్‌లో విచారించారు. అయిదు గంటల్లో ముంబైకి రావాలని లేదంటే డిజిటల్ అరెస్టు చేస్తామన్నారు. ప్రయాణం చేయలేని పరిస్థితిలో ఉన్న ఆమె డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ తర్వాత ఆమెకు సీబీఐ ఏసీపీ ప్రదీప్ కుమార్ పేరుతో కాల్ వచ్చింది. మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు చేశారు. అయిదు గంటల పాటు ఆమెను విచారించారు. బ్యాంకులో దాచుకున్న డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయాలని, సుప్రీంకోర్టు ఆడిటర్ వెరిఫై చేస్తాడని ఆ ఫోన్ కాల్‌లో తెలిపారు. భయంతో ఆ మహిళ తొలుత 99 వేలు పంపింది. ఆ తర్వాత డిసెంబర్ 4, 5, 7 తేదీల్లో 10 లక్షలు, 9 లక్షలు, 8.5 లక్షల ఎఫ్‌డీలను బ్రేక్ చేసి.. ఆ మొత్తాన్ని సైబర్ నేరగాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. మనీల్యాండరింగ్‌తో లింకున్న నెంబర్లకు ఆమె పంపిన నెంబర్లకు సంబంధం ఉన్నట్లు నేరగాళ్లు బెదిరించారు. 20 లక్షల పెనాల్టీ కట్టాలని, లేదంటే అరెస్టు చేయాల్సి వస్తుందన్నారు. ఇంటిని అమ్మేసి అమౌంట్ కట్టాలని బెదిరించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో 90 వేలు ట్రాన్స్‌ఫర్ చేసిందామె. ఆ తర్వాత డిసెంబర్ 15వ తేదీన స్కైప్ ఐడీ డీయాక్టివేట్ అయ్యింది. ఆన్‌లైన్ స్కామ్‌ల గురించి తెలుసుకున్న ఆ మహిళ.. డిసెంబర్ 19వ తేదీన పోలీసుల్ని ఆశ్రయించింది. బెంగుళూరు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు.

# గ్రహాంతర జీవుల కోసం వేట.. 2024లో చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు ఇవే..!

**హైదరాబాద్:** అంతరిక్షరంగంలో భారత్ ఈ ఏడాది కొత్త శిఖరాలను అధిరోహించింది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), యూఎస్ స్పేస్ ఏజెన్సీ (నాసా), యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ) సహా ప్రపంచంలోనే అనేక అంతరిక్ష సంస్థలు విశ్వం గుట్టు విప్పేందుకు ఎప్పటికప్పుడు కొత్త మిషన్లను చేపడుతున్నాయి. 2024 సంవత్సరం అంతరిక్ష రంగానికి చాలా ప్రత్యేకమైంది. ఈ సంవత్సరం అంతరిక్ష సంస్థలు యూరోపా క్లిప్పర్, ప్రోబాతో సహా అనేక మిషన్లను ప్రారంభించాయి. ఇస్రో ప్రోబా-3 మిషన్‌ఇస్రో డిసెంబర్ 5, 2024న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ సహాయంతో ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగించింది. ఈ మిషన్‌లో, రెండు ఉపగ్రహాలు కరోనాగ్రాఫ్, ఓకల్టర్ సూర్యుడి కరోనాను అంటే సూర్యుడి బయటి పొరను అధ్యయనం చేస్తాయి. ఓకల్టర్ ఉపగ్రహం కృత్రిమ సూర్యగ్రహణాన్ని సృష్టిస్తే.. కరోనాగ్రాఫ్ సూర్యుడి కరోనాపై పరిశోధన చేస్తుంది. సూర్యుడి కరోనా నిర్మాణం, సౌర తుపానులపై అధ్యయనం చేస్తుంది. పొలారిస్ డాన్ మిషన్‌ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో పోలారిస్ డాన్ ప్రారంభించింది. ఈ మిషన్‌లో వ్యోమగాములను నింగిలోకి పంపింది. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వ్యామగాములను నింగిలోకి తీసుకెళ్లింది. మిషన్ సమయంలో తొలిసారిగా స్పేస్‌లో ప్రైవేట్ స్పేస్‌వాక్ నిర్వహించింది. భూమికి తక్కువ కక్ష్యలో శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. స్పేస్ ఎక్స్ తయారు చేసిన సూట్‌ని పరీక్షించడంతో పాటు దాదాపు 40 రకాల పరిశోధనలు చేపట్టారు. మైక్రో గ్రావిటీలో మనిషి శరీరం పనితీరు, కిడ్నీల పనితీరు, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడడం, స్పేస్‌లో సీపీఆర్ ప్రొసీజర్ తదితర అంశాలపై అధ్యయనం నిర్వహించారు. యూరోపా క్లిప్పర్ మిషన్‌అమెరికాకు చెందిన



అంతరిక్ష పరిశోధనా సంస్థ ననాసా అక్టోబర్‌లో యూరోపా క్లిప్పర్ మిషన్‌ను చేపట్టింది. జుపిటర్ (బృహస్పతి) చంద్రుడు అయిన యూరోపాను అధ్యయనం చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ 2030 నాటికి 1.8 బిలియన్ మైళ్లు ప్రయాణించి గురుగ్రహానికి చేరుతుంది. ప్రయాణ సమయంలోనే ఈ వ్యోమ నౌకలో ఏర్పాటు చేసిన తొమ్మిది సైన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ యూరోపా చంద్రుడి వాతావరణం, ఐస్ క్రస్ట్, దాని కింద సముద్రానికి సంబంధించిన డేటాను సేకరిస్తాయి. దాదాపు 10 అడుగుల వెడల్పు డిష్ ఆకారంలో ఉండే యాంటెన్నా, అనేక చిన్న యాంటెన్నాలు భూమికి డేటాను పంపనున్నాయి. జుపిటర్‌కి 95 ఉపగ్రహాలు ఉన్నాయి. యూరోపా నాలుగో అతిపెద్ద చంద్రుడు. దాని ఉపరితలంపై ఉప్పునీటితో మంచు ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. భూమిపై ఉన్న నీటి కంటే యూరోపాలో రెండు రెట్లు ఎక్కువ నీరు ఉందని శాస్త్రవేత్తల అంచనా. ఇక్కడ జీవం ఉండవచ్చని కూడా భావిస్తున్నారు. లేదంటే అభివృద్ధి చెందుతూ ఉండవచ్చని.. లేకపోతే ఇంతకు ముందే ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు. చాంగ్-ఇ 6 మిషన్‌చైనా చాంగ్-ఇ 6 మిషన్ 2024 మేలో ప్రారంభించింది. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం చంద్రుడి మారుమూల ప్రాంతాల నుంచి నమూనాలను తీసుకువచ్చి వాటిని పరిశోధించడం. ఈ మిషన్ కింద తీసుకువచ్చిన నమూనాలు చంద్రుని నిర్మాణం, దాని ఉపరితలం దాని పరిణామం గురించి కొత్త సమాచారాన్ని అందించాయి. జూన్ 2న చంద్రుడి సౌత్ పోల్ అయిట్కిన్ ప్రాంతంలో దిగిన ల్యాండర్ రోబోటిక్ హ్యాండ్ సహాయంతో జాబిలిపై మట్టిని సమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి తీసుకువచ్చింది. అయితే, చంద్రుడిపై 2.5 మిలియన్ సంవత్సరాల కిందట అగ్ని పర్వతాలు ఉండేవని అంచనా వేస్తున్నారు. అలాగే, చంద్రుడి రెండువైపులా భౌగోళిక వ్యత్యాసాలకు సంబంధించిన వివరాలు సైతం వెల్లడయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. టియాన్‌లాంగ్-3 మిషన్‌చైనాకు చెందిన స్పేస్ పయనీర్ మే 2024లో ప్రయోగించింది. ఇది చైనాకు ప్రైవేటు రాకెట్. ఈ మిషన్ ఉద్దేశం భూమి కక్ష్యలో ఉపగ్రహాలను ఉంచడం. టియన్ లాంగ్-3 వాణిజ్య అంతరిక్ష సామర్థ్యాలను మెరుగుపరచడానికి, ప్రవేట్ అంతరిక్ష రంగంలో పోటీని ప్రోత్సహించేందుకు చైనా అభివృద్ధి చేసింది. స్లిమ్ మిషన్ స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ చంద్రుడిపైకి జపాన్ మిషన్. జపాన్ అంతరిక్ష సంస్థ జాక్సా జనవరి 2024లో దీన్ని ప్రారంభించింది. చంద్రుడిపై ఖచ్చితమైన ల్యాండింగ్ సాంకేతికతను పరీక్షించడం దీని ఉద్దేశ్యం. మిషన్‌లో చంద్రుడిపై ల్యాండింగ్‌తో అమెరికా, రష్యా, చైనా, భారత్‌ల తర్వాత చంద్రుడి మీద సేఫ్ ల్యాండింగ్ చేసిన ఐదో దేశంగా జపాన్ రికార్డులకెక్కింది. పెరెగ్రైన్-1 మిషన్‌ఈ మిషన్‌ను ఆస్ట్రోబోటిక్ కంపెనీ జనవరి 2024లో ప్రారంభించింది. ఇది నాసా కమర్షియల్ లూనార్ పేలోడ్ సర్వీసెస్ ప్రోగ్రామ్‌లో చేర్చారు. ఇది చంద్రునికి పేలోడ్‌లను అందించడానికి రూపొందించారు.

# ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి దూసుకెళ్లిన డంపర్.. పసి పిల్లలతో సహా ముగ్గురు మృతి

**ముంబై:** ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన



డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను 22 ఏళ్ల విశాల్ వినోద్ పవార్, ఏడాది వయస్సున్న వైభవి రితేష్ పవార్, రెండేళ్ల వయస్సున్న వైభవ్ రితేష్ పవార్‌గా గుర్తించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. వందే భారత్ తొలి స్లీపర్ రైలు వచ్చేస్తోంది..!

**హైదరాబాద్:** భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.ప్రస్తుతం రైల్వేశాఖ పది వందే భారత్ స్లీపర్ రైళ్లను సిద్ధం చేస్తున్నది. ఇప్పటికే తొలి నమూనా రైలును సిద్ధం చేసింది. త్వరలో ట్రయల్ రన్ కోసం పట్టాలెక్కేందుకు సిద్ధమైంది. భారతీయ రైల్వే ఆధునీకరణలో ఇదో పెద్ద ముందడుగు కానున్నది. రైల్వేశాఖ 200 వందే స్లీపర్ రైళ్లను సిద్ధం చేసేందుకు ప్రణాళికలను రూపొందించింది. రాబోయే రోజుల్లో వివిధ నగరాల మధ్య నడపాలని యోచిస్తున్నది. ఇక



వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హెూటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలుప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తా యని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహెూలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, వేయనున్నారు.

# చలి గుప్పిట్లో అందాల కశ్మీర్.. భారీగా పతనమైన ఉష్ణోగ్రతలు.. గడ్డకట్టిన దాల్ సరస్సు



**హైదరాబాద్:** భూతల స్వర్గం జమ్ముకశ్మీర్ మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీంతో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సర స్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు.జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కశ్మీర్ వ్యాలీలో కనిష్ట ఉష్ణోగ్రతలు మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. అందాల శ్రీనగర్ ఉష్ణోగ్రతలు మైనస్ 4.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. అనంత్‌నాగ్‌లో మైనస్ 10.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ మేర స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత డిసెంబర్ 26 వరకు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఏకాంత ప్రాంతాల్లో చలిగాలులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది.ఐఎండీ డేటా ప్రకారం.. షోపియాన్‌లో మైనస్ 10.4 డిగ్రీల సెల్సియస్, పుల్వామాలో మైనస్ 10.3 డిగ్రీల సెల్సియస్, లార్నూలో మైనస్ 9.3 డిగ్రీల సెల్సియస్, ఖుద్వానీలో మైనస్ 9.0 డిగ్రీల సెల్సియస్, సోనామార్గ్‌లో మైనస్ 8.8 డిగ్రీల సెల్సియస్, ప్రసిద్ధ పర్యాటక కేంద్రం పహల్గామ్‌లో కనిష్టంగా మైనస్ 8.6 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుద్గాం, ఖాజిగుండ్‌లో వరుసగా మైనస్ 8.3 డిగ్రీల సెల్సియస్, మైనస్ 8.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఉష్ణోగ్రతలు పడిపోవడంతో కశ్మీర్ వ్యాలీ అంతటా చలి తీవ్రత పెరిగింది. అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సు చలి తీవ్రతకు నీరు గడ్డకట్టింది. ఈ చలికి సందర్శకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# ప్యాకేజ్డ్ విషం! రాము, వాసంతి (పేర్లు మార్చాం) దంపతులిద్దరూ ఉద్యోగస్తులే..!

**హైదరాబాద్:** చిన్నారులు చక్కెరను ఎక్కువగా తినడం ఓ వ్యసనమే. కొకైన్‌తో పోలిస్తే.. చక్కెర 8 రెట్లు అధికంగా వ్యసనంగా మారుతుంది. 'నో యాడెడ్ షుగర్' అనే దాంట్లో వాస్తవం కొంత వరకే ఉంటుంది.ఎలా తినాలంటే.పిల్లలకు పోషకాహారాన్నే అందించాలి. ప్యాకేజ్డ్ ఆహారాన్ని వీలైనంత వరకు దూరం పెట్టాలి. దీని వల్ల చిన్నారుల్లో రోగ నిరోధకశక్తి పెరిగి, మెదడు అభివృద్ధి, శారీరక ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. సమతుల, పోషకాహారాలతో దీర్ఘకాలిక అనారోగ్యాలు/ రుగ్మతలు/ వ్యాధులను నివారించవచ్చు.లేబుల్‌ని చదవాల్సిందేప్యాకేజ్డ్ ఆహార పదార్థాల లేబుల్స్‌ని చదవాల్సిందే. వాటిల్లో నిల్వ కారకాలు, ఎడిటివ్స్, హిడెన్ షుగర్‌తోపాటు.. ఆహారం సమతు ల్యమైనదేనా? కొవ్వుపదార్థాలు, పిండిపదార్థాలు, పీచుప దార్థాలు, మాంసకృత్తులు ఎంతమొత్తంలో ఉన్నాయో తెలుస్తుం ది.ప్యాకేజ్డ్ ఆహారంతో చిన్నారులకు ఊబకాయం, మధుమేహం ముప్పుమెదడు మీద దుష్ప్రభావంఆస్తమా, ఎలర్జీ వంటి రుగ్మతలు కూడా..ఫ్లేవర్డ్ మిల్క్, సెరల్స్‌లోనూ చక్కెరప రిమితికి మించి.. చక్కెర తింటున్న చిన్నారులుహైదరాబాద్ సిటీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాము, వాసంతి (పేర్లు మారా ్చం) దంపతులిద్దరూ ఉద్యోగస్తులే..! ఆరోగ్యం, ముఖ్య ంగా తినే ఆహారం గురించి శ్రద్ధ ఎక్కువే..! కానీ, ఉన్న ఒక్కగానొక్క కొడుక్కి ఊబకాయం. వెంటనే ప్యాకేజ్డ్ ఫుడ్‌ని ఆపేయాలని డాక్టర్ హెచ్చరించారు. నిజానికి ఆ బాలుడికి ఉదయం అల్పాహారంగా కార్న్‌ఫ్లేక్స్ లేదా బ్రెడ్-జామ్, హెల్త్‌డ్రింక్ ఇస్తారు. మధ్యాహ్న భోజనం స్కూల్‌లోనే ఉంటుంది. సాయంత్రం స్నాక్స్, ఫ్లేవర్డ్ మిల్క్ ఇస్తారు. రాత్రి భోజనం



ఇంట్లో వండినది గానీ, బయట ఆర్డర్ చేసింది గానీ పెడతారు. ప్యాకేజ్డ్ ఫుడ్ మాన్పించకపోతే కష్టమని డాక్టర్ చెప్పడంతో కంగుతిన్నారు. తాము ఆరోగ్య ఆహారాన్నే అందిస్తున్నామని చెప్పినా.. ప్యాకేజీ ఆహారంలో ఉండే అధిక చక్కెర, పిండిపదార్థాల గురించి డాక్టర్ విడమరచి చెప్పాల్సి వచ్చింది. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు చేస్తున్న పొరపాట్లు ఒక్క ఉద్యోగస్తులైన దంపతులకే పరిమితం కాలేదని, దాదాపుగా అందరూ ప్యాకేజ్డ్ ఆహారం వైపే మొగ్గుచూపుతున్నారని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాండెడ్ ఉత్పత్తులనే పిల్లలకు తినిపిస్తామని చెప్పే తల్లిదండ్రులు.. వాటి లేబుల్స్‌ను మాత్రం పరిశీలించడం లేదంటున్నారు. ఆయా ఆహార పదార్థాల్లో ఉండే చక్కెర, ఉప్పు, కొవ్వులు, పిండిపదార్థాలు పిల్లల్లోకి వెళ్లి.. వారు అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొం టున్నారు. "చాలా మంది తల్లిద ండ్రులు కార్న్‌ఫ్లేక్స్‌లో కొవ్వు తక్కువగా ఉంటుందన ుకుం టారు. కానీ, చక్కెర, పిండిపదార్థాల గురించి పట్టించుకోరు. చక్కెర వల్ల కొవ్వు నిల్వ అయ్యే ప్రమాదాలున్నాయి. బ్రెడ్ కాకుండా చాలా మంది బ్రౌన్ బ్రెడ్ మంచిదనుకుంటారు. అందులోనూ రిఫైన్డ్ పిండిని వాడడం వల్ల క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒంటికి అవసరమయ్యే మాంసకృత్తులు(ప్రొటీన్లు), పీచుపదార్థాలు (ఫైబర్) తక్కువగా ఉంటాయి. ఇలాంటి ఆహారం తినడం వల్ల చిన్నారుల్లో ఊబకాయం, మధుమేహం, గుండె సమస్యలు వస్తాయి" అని హెచ్చరిస్తున్నారు.2017లో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం.. దేశంలోని 93% మంది చిన్నారులు ప్యాకేజ్డ్ ఆహారం తింటున్నారు. చక్కెర ఎక్కువ మోతాదులో ఉండే పానీయాలను 68% మంది సేవిస్తున్నారని తేలింది. ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ ప్రొఫెసర్ నీనా మోదీ కొవిడ్‌కు ముందు జరిపిన అధ్యయనంలో భారత్‌లో 10 ఏళ్లలోపు వారిలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఊబకాయులని, ఐదేళ్లలోపు పిల్లల్లోనూ ప్రతి ముగ్గురిలో ఒకరికి దంతక్షయం ఉందని వెల్లడైంది. సాధారణం కంటే మూడు రెట్ల అధిక మోతాదులో చక్కెర తీసుకోవడమే ఇందుకు కారణమని ఆమె తన అధ్యయనంలో పేర్కొన్నారు. "చిన్నారులు రోజుకు మూడు లేదా నాలుగు టీస్పూన్ల(15-20 గ్రాములు)ను మించకుండా చక్కెర తీసుకోవచ్చు. అయితే.. 100 గ్రాముల కార్న్‌ఫ్లేక్స్ అల్పాహారంగా తీసుకుంటే.. అందులోనే 15-16 గ్రాముల వరకు చక్కెర, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, మాల్టోజ్ ఉంటాయి. ఫ్లేవర్డ్ మిల్క్, ఇతర స్వీట్లు, చిరుతిళ్లను పరిగణనలోకి తీసుకుంటే..16 టీస్పూన్ల కంటే ఎక్కువ చక్కెర తీసుకుంటున్నట్లే"అని పోషకాహార నిపుణురాలు సాఫియా వివరించారు.భారత్‌లో 'ప్యాకేజ్డ్' దారుణంగత ఏడాది ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ తరఫున న్యూట్రిషన్ విద్యార్థి శ్రీజ భారత్, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, చైనా, చిలీ వంటి అధ్యయనం చేశారు.

# ఇద్దరు ఆదివాసీ యువకులను ఎత్తుకెళ్లిపోయిన మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దారుణ ఘటనకు పాల్పడ్డారు. పోలీస్ ఇన్‌ఫార్మర్ల నెపంతో ఇద్దరు యువకులను హత్య చేశారు. గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధి కోర్చోలి గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను మావోయిస్టులు శనివారం నాడు ఎత్తుకెళ్లిపోయారు. స్థానిక మార్కెట్‌కు వెళ్లిన వారిని కత్తులతో బెదిరించి బలవంతంగా తీసుకెళ్లిపోయారు. అయితే ఇవాళ (సోమవారం) నాడు ప్రజాకోర్టు నిర్వహించిన మావోలు.. ఇద్దరినీ పోలీస్ ఇన్‌ఫార్మర్లుగా నిర్ధరించారు. ఆ నెపంతో గంగులూరు ఏరియా కమిటీ సభ్యులు వారిని హత్య చేసి స్థానిక అటవీ ప్రాంతంలో పడేశారు. గంగులూరు ఏరియా కమిటీ పేరుతో లేఖను మృతదేహాల వద్ద వదిలిపెట్టారు. ఘనటపై కేసు నమోదు చేసిన బీజాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాగా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవల మావోయిస్టులపై



ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలు సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా దళాలు, పోలీసులు భారీగా కూంబింగ్ చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు మావోలు తారసపడడంతో పెద్దఎత్తున ఎదురుకాల్పులు జరిగాయి. నారాయణపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో అక్టోబర్ 05న భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో 40 మంది మావోలు మృతిచెందారు.నవంబర్ 22న సుకుమా జిల్లా కుంట పోలీస్ స్టేషన్ పరిధి బజ్జి అటవీ ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మృతిచెందగా.. డిసెంబర్ 12న అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. కాగా, తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏజెన్సీ ఏరియాలో డిసెంబర్ 1న భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గ్రేహౌండ్స్ బలగాలు, మావోలకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

# మూడు పెళ్లిళ్లు, రూ.1.25 కోట్లు.. 'లూటీ వధువు' అరెస్ట్



**జైపూర్:** ఒక మహిళ పలువురిని పెళ్లాడింది. ఆ తర్వాత వారి నుంచి విడిపోయి డబ్బులు డిమాండ్ చేసింది. ఇలా ఇప్పటి వరకు ముగ్గురిని వివాహం చేసుకున్నది. వారి నుంచి రూ.1.25 కోట్ల మేర లూటీ చేసింది. మూడో భర్త ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. 'లూటీ వధువు'గా పేర్కొన్న ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన నిక్కి అలియాస్ సీమ 2013లో ఆగ్రాకు చెందిన వ్యాపారవేత్తను తొలిసారి పెళ్లాడింది. కొంత కాలం తర్వాత ఆ వ్యక్తి కుటుంబంపై కేసు పెట్టింది. కేసు రాజీలో భాగంగా రూ.75 లక్షలు అందుకున్నది.
కాగా, 2017లో గురుగ్రామ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను సీమా వివాహం చేసుకున్నది. అతడి నుంచి విడిపోయిన ఆమె సెటిల్‌మెంట్‌గా రూ.10 లక్షలు తీసుకున్నది. ఆ తర్వాత 2023లో జైపూర్‌కు చెందిన వ్యాపారవేత్తతో సీమా పెళ్లి జరిగింది.
అయితే ఆ వెంటనే రూ.36 లక్షల విలువైన బంగారు నగలు, నగదుతో అతడి ఇంటి నుంచి పారిపోయింది. వరుడి కుటు ంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీమాను అరెస్ట్ చేశారు.మరోవైపు నిం దితురాలు సీమాను 'లూటేరి దుల్హన్' (దోపిడీలకు పాల్పడుతున్న వధువు)గా జైపూర్ పోలీ సు లు అభివర్ణించారు. విడాకులు తీసుకున్న లేదా భార్యలను కోల్పోయిన ధనవంతులైన మగ వా రిని మ్యాట్రిమోనియల్ సైట్‌లలో వెతికి వారిని ఆమె టార్గెట్ చేస్తుందని తెలిపారు. పలు రా ష్ట్రాల్లో ముగ్గురిని పెళ్లాడిన సీమా వారి నుంచి రూ.1.25 కోట్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.

# అమెరికాలో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్:** అగ్రరాజ్యం అమెరికా ఇటీవలే వరుసగా భారతీయ విద్యార్థుల మరణాలు కలవరానికి గురి చేస్తున్నాయి. ఉన్నత చదువులు, ఉద్యోగా వకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణి స్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెం దిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసోటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఐదురోజుల నష్టాలకు బ్రేక్.. లాభాల బాటపట్టిన స్టాక్ మార్కెట్లు..



**హైదరాబాద్:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. దాదాపు ఐదు రోజుల అనంతరం మార్కెట్లు లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు అమెరికా ద్రవ్యోల్బణం తగ్గాయన్న నివేదికలు దేశీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూ పాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే 78,488.64 పాయింట్ల వద్ద లాభాల్లో సెన్సెక్స్ మొదలైంది. ఇంట్రాడేలో 78,189.19 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 78,918.12 పాయింట్లకు చేరింది. చివరకు 498.58 పాయింట్లు పెరిగి.. 78,540.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్లు పెరిగి.. 23,753.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,565 షేర్లు పురోగమించగా.. 2,348 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, హిందాల్కో ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్ ఉ న్నాయి. ఇక హీరో మోటోకార్ప్స్, మార ుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. సెక్టార్లలో బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, రియల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. మీడియా ఇండెక్స్ 0.4 శాతం పత న మైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ పతనమైంది.

# నో డిటెన్షన్ విధానం రద్దు.. 5, 8 తరగతులు తప్పనిసరిగా పాస్ కావాల్సిందే

**న్యూఢిల్లీ :** నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విధానం రద్దు కావడంతో.. 5, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా పాస్ కావాల్సిందే. లేని పక్షంలో పై తరగతులకు అనుమతించరు. ఇకపై 5, 8 తరగతుల విద్యార్థులను ఫెయిల్ చేసే అవకాశం ఉంది.



5, 8 తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించనున్నారు. ఫెయిలైన వారు 2 నెలల్లో పాస్ అయితే పైతరగతికి వెళ్లే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చింది.అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. ఇందులో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉన్నాయి. ఇక ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. ఈ నిబంధనను అమలు చేయడం అనేది రాష్ట్రాల వ్యక్తిగత నిర్ణయం అని కేంద్రం పేర్కొంది.

# వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని అంతం చేసుకుంటారు: అఖిలేష్ యాదవ్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో పూరావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఈ తవ్వకాల మాదిరిగానే వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని అంతం చేసుకుంటారని విమర్శించారు. 'వారు (బీజేపీ ప్రభుత్వం) ఇలా శోధిస్తూనే ఉంటారు. ఏదో ఒక రోజు ఈ తవ్వడం, తవ్వకాల ద్వారా తమ ప్రభుత్వాన్ని తవ్వుకోవడంతో అంతమవుతుంది' అని అన్నారు.కాగా, ఇటీవల సంభాల్‌లోని మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు చెలరేగడంతో పలువురు మరణించారు. ఆ తర్వాత ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిశీలనలో 46 ఏళ్లుగా మూతపడిన శివ, హనుమాన్ ఆలయాన్ని గుర్తించారు. దీంతో ఆ గుడిని తిరిగి తెరిచారు. ఈ నేపథ్యంలో సంభాల్ జిల్లాలోని పలు చోట్ల పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు జరుగుతున్నాయి.మరోవైపు ఆ జిల్లాలోని చందౌసి ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో 150 ఏళ్ల నాటి మెట్ల బావి ఆదివారం బయటపడింది. బిలారీ రాజు తాత కాలంలో నిర్మించిన నాలుగు రాజేంద్ర పెన్సియా తెలిపారు.

# షిమ్లాలో కురిసిన మంచు.. క్రిస్మస్ వేళ సంబరాల్లో స్థానికులు



**షిమ్లా:** హిమాచల్ ప్రదేశ్ రాజధాని షిమ్లాలో ఇవాళ మంచు కురిసింది. క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న వేళ.. స్నో ఫాల్ కురవడం స్థానికుల్లో సంతోషాలు నింపింది. ఇవాళ ఉదయం 11 గంటల సమయంలో పట్టణంలోని కొన్ని ప్రదేశాల్లో లైట్‌గా స్నో కురిసింది. ఆ తర్వాత ఆ మంచు తీవ్రమైంది. క్రిస్మస్ వేడుకల కోసం షిమ్లాకు వచ్చి యాత్రికులు ఆ స్నోఫాల్‌తో సంబరాల్లో తేలిపోయారు.స్నో కురుస్తుంటే టూరిస్టులు గుంపులు గుంపులుగా చిందేశారు. షిమ్లా నుంచి తిరుగు ప్రయాణం కావాలనుకున్న వారు కూడా ఇప్పుడు అక్కడే ఉండిపోయేందుకు డిసైడయ్యారు. షిమ్లాకు సమీపంలో ఉన్న కుఫ్రీ, ఫాగు ప్రదేశాల్లో కూడా ఇవాళ స్నో కురిసింది.వాతావరణ శాఖ ప్రకారం.. షిమ్లాలో మంచు ఏకధాటిగా కురిసే అవకాశాలు ఉన్నాయి. కిన్నౌర్, లాహౌల్, స్పిటి జిల్లాల్లో స్వల్ప స్థాయి నుంచి మధ్య స్థాయిలో మంచు కురిసే అవకాశాలు ఉన్నాయి. అనేక ప్రాంతాల్లోనూ కోల్డ్ వేవ్ ఉండే ఛాన్సు ఉంటుంది.

# సహనం కోల్పోయా.. క్షమించండి: సీవీ ఆనంద్ పోస్ట్




**హైదరాబాద్:** జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టా రు.సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు.ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట.. ఆ కేసులో ముందస్తు బెయిల్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు.ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

# యూపీలో భారీ ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు మృతి



**హైదరాబాద్:** ఉత్తరప్రదేశ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పంజాబ్ సరిహద్దుల్లో పోలీసు పోస్టుల పై గ్రనేడ్ దాడులు జరిపిన ఘటనల్లో నిందితులుగా ఉన్న ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు.వీరు ముగ్గురూ అనుమానాస్పద వస్తువులతో ఫిలిబిత్ జిల్లాలోని పురానాపూర్ ప్రాంతంలో సంచరి స్తున్నట్లు సమాచారం అందింది. ఈ క్రమంలో యూపీ, పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ప్రాంతంలో సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో నిందితులు గుర్వీందర్ సింగ్, వీరేంద్ర సింగ్, జసన్ ప్రీత్ సింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఆ ముగ్గుర్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అక్కడ ప్రాణాలు కోల్పోయినట్లు యూపీ పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి ఏకే రైఫిల్స్, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# షేక్ హసీనాను అప్పగించండి.. భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్



**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు.హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.

# బిర్యానీలో వచ్చింది తినుంటే గొంతు తెగేదే

**మేడ్చల్, డిసెంబర్ 23:** హైదరాబాద్ బిర్యానీలో హానీకరమైన కలర్స్ వాడుతూ కల్తీ చేస్తుండటంతో పాటు.. బిర్యానీ తయారీలో నిర్లక్ష్యంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్ ఇమేజ్ బాగా దెబ్బతినే పరిస్థితికి తీసుకువచ్చారుహోటల్ నిర్వాహకులు. అయినప్పటికీ బిర్యానీ తయారీ విషయంలో వ్యాపారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఇందుకు మేడ్చల్‌లోని ఓ రెస్టారెంట్‌లో జరిగిన ఘటనే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ బిర్యానీ అంటే మెచ్చనివారు ఉండరు. ఎన్ని ఆహారపదార్థాలు ఉన్నా హైదరాబాద్ బిర్యానీ ఉందంటే చాలు లొట్టలేసుకుని మరీ తింటుంటారు. అయితే ఈ మధ్య కాలంలో హైదరాబాద్ బిర్యానీ అంటేనే చాలు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

ఎందుకంటే.. బిర్యానీలో బయటపడుతున్న పదార్థాలే అందుకు కారణం. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా సిగెరెట్ పీకలు, బొద్దింకలు బయటపడుతుండంతో బిర్యానీ ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నోసార్లు తనిఖీలు చేసినా.. రెస్టారెంట్లను సీజ్ చేసినప్పటికీ వ్యాపారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. బిర్యానీ తయారీలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రానురాను హైదరాబాద్ బిర్యానీ అంటేనే



వామ్మో అనే పరిస్థితులు వస్తున్నాయి. తాజాగా మేడ్చల్‌లో బిర్యానీని ఆర్డర్ చేసిన కస్టమర్లకు అందులో కనిపించిన వస్తువును చూసి అవాక్కయ్యారు.పార్శిల్ డెడ్ బాడీ కేసులో ఇదే ట్విస్ట్..మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని ఆదర్శ్ రెస్టారెంట్‌లో నిర్వాహకుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. కొందరు కస్టమర్లు బిర్యానీని తినేందుకు ఘట్‌కేసర్ ఆదర్శ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. బిర్యానీ కోసం ఆర్డర్ ఇచ్చారు. ఆ తరువాత కొద్దినిమిషాలకు వేడివేడి బిర్యానీని వారి టేబుల్ దగ్గరకు తీసుకొచ్చారు హోటల్ నిర్వాహకులు. దీంతో బిర్యానీని ఓ పట్టుబడదామని భావించిన ఆ కస్టమర్లకు చేదు అనుభవమే ఎదురైంది. బిర్యానీ తింటుండగా కస్టమర్‌లో అందులో ఏదో అనుమానంగా కనిపించింది. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా బ్లేడ్ ముక్క ప్రత్యక్షమైంది.కడపలో టెన్షన్.. టెన్షన్..వెంటనే దాన్ని చూసిన కస్టమర్ అవాక్కయ్యాడు. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా బ్లేడ్ ముక్కలు ప్రత్యక్షమవడంతో కస్టమర్ ఆశ్చర్యపోయాడు. ఇదేంటంటూ రెస్టారెంట్ సిబ్బందిని కస్టమర్ ప్రశ్నించాడు. అయితే రెస్టారెంట్ సిబ్బంది మాత్రం చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. బ్లేడ్ తీసేసి బిర్యానీ తినండి అంటూ రెస్టారెంట్ సిబ్బంది సమాధానం ఇచ్చారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కస్టమర్.. రెస్టారెంట్ సిబ్బందితో గొడవకు దిగాడు. ఆపై బిర్యానీలో బ్లేడ్ ప్రత్యక్షమవడంపై మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారులకు కస్టమర్ ఫిర్యాదు చేశారు. ఎంతో ఇష్టంగా బిర్యానీ తిందామని వస్తే ఇలా జరిగిందని.. రెస్టారెంట్ సిబ్బంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ కస్టమర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# పంట రుణాలందివ్వడంలో స్పీడ్ పెంచాలి

## : బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి సూచన



**హైదరాబాద్ :** పంట రుణాల పంపిణీలో వేగవంతం చేయాలని, మ్యాచింగ్ గ్రాంట్లు, రాయితీ

రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్ లో నేడు జరిగిన స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై భట్టి విక్రమార్క చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూడబోతున్నామని, దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.రైతులకు సకాలంలో రుణాలు అందకపోతే వృథేఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందకపోతే అది వృథా అని, రబీ పంట రుణాల పంపిణీలో వేగం పెంచి రైతులకు సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్స్ కు సూచించారు. త్వరలో రీజినల్ రింగ్ రోడ్డు పనులకు టెండర్లు పిలుస్తామని,

వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయబోతున్నామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయం సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకునిరైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాల రూపకల్పన చేయాలని బ్యాంకర్లకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన డ్రోన్లను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ప్రదర్శన ప్రాజెక్టును బ్యాంకర్లు సొంతంగా నిర్వహించేలా చేయాలని సూచించారు. బ్యాంకులపై ప్రజల్లో విశ్వాసం కోల్పోతే అది భవిష్యత్ కు నష్టం అన్నారు. బ్యాంకులు ఇచ్చిన అప్పులపై అజమాయిషీ లేకుండా పోయిందన్నారు. బ్యాంకు అప్పులను తిరిగి కట్టేవాళ్లు కడుతుంటే ఎగ్గొట్టేవాళ్లు ఎగ్గొడుతూనే ఉన్నారని దాంతో అర్థం లేకుండా పోతుందన్నారు.

# ఇందిరమ్మ సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**జైనూర్, డిసెంబర్ 23 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని జైనూర్, మార్లవాయి గ్రామాలను సోమవారం ఆసిఫాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. మార్లవాయిలో నూతనంగా ఏర్పాటు చేసే డిజిటల్ గ్రంథాలయం, కార్యదర్శుల శిక్షణ సెంటర్ ఏర్పాట్ల గురించి పరిశీలించారు. మార్లవాయిలో జనవరిలో జరిగే ఆదివాసుల ఆత్మ బంధువులు హేమంన్ ధర్ఫ్ దంపతుల వర్ధంతికి హాజరుకావాలని, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డార్క్ యూత్ నాయకులు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం జైనూరులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సర్వే పారదర్శకంగా చేయాలని ఆయన సూచించారు. తదితర విషయాలపై అధికారులతో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మార్లవాయి తాజా మాజీ సర్పంచ్ కనక ప్రతిభా వెంకటేశ్వరరావు, ఆసిఫాబాద్ డిఎల్పిఓ ఉమర్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ మోహన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, జైనూర్ ఈవో కురుశంగా ఆనందరావు, మార్ల వాయి కార్యదర్శి మనోజ్ కుమార్, ధర్ఫ్ యూత్ నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఏడాది నాలుగు శాతం పెరిగిన క్రైమ్.. సీపీ సుధీర్ బాబు

**హైదరాబాద్:** ఈ ఏడాది మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని.. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి మొత్తం 4% క్రైమ్ పెరిగిందన్నారు రాచకొండ సీపీ సుధీర్ బాబు. మహిళలపై నేరాలు 9% పెరిగాయన్నారు. 25,143 కేసులు క్లోజ్ చేసామని.. వివిధ కేసుల్లో 30మందికి జీవిత ఖైదీ పడేలా చేశామని తెలిపారు. ఇది దేశంలో మొదటిసారన్నారు. మోట కొండూరు హత్య కేసులో 14మందికి శిక్ష వేయించామన్నారు. ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో జరిగిన నేరాలు, కేసుల వివరాలకు సంబంధించి వార్షిక నేర నివేదిక 2024ను సిపి సుధీర్ బాబు నేడు మీడియాకు వెల్లడించారు.రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం%ఈ ఏడాది 88.25 కోట్ల డ్రగ్స్‌ను సిజ్ చేశామన్నారు. ఏడాది మొత్తం 521 డ్రగ్స్ నేరస్తులను అరెస్టు చేశామని అందులో తెలంగాణలో 319, అంతరాష్ట్రానికి చెందిన 202 డ్రగ్స్ నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. డ్రగ్స్ నిందితులపై 165 హిస్టరీ షీట్స్‌ను ఓపెన్ చేశామన్నారు. 11,440 ఎఫ్ఐఆర్ కేసులు, 70,791 పిట్టి కేసులను లోకదాలత్ ద్వారా క్లోజ్ చేశామని చెప్పారు. డయల్ 100కు 2,41,742 కాల్స్ వచ్చాయన్నారు. అలాగే ఈ ఏడాది జరిగినటువంటి ఎలక్షన్స్‌లో 16 కోట్ల నగదును, మద్యాన్ని సిజ్ చేశామన్నారు. 17 పేకాట స్థావరాలు, 5 వ్యభిచారం స్థావరాలు, ఒకటి బార్ క్లోజ్ చేశామని వెల్లడించారు. 22 కోట్ల రూపాయలను సైబర్ బాధితులకు రిఫండ్ చేశామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ కింద 236 కేసులు, 1486 మంది అరెస్ట్ చేసి 1 కోటి రూపాయల సొమ్మును సీజ్ చేశామన్నారు. సైబర్ క్రైమ్ ఎక్కువగా పెరుగుతున్నాయని.. డిజిటల్ అరెస్ట్, ఏఐ ద్వారా మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ క్రైమ్ కేసులు 42.05% శాతం పెరిగినట్లు సీపీ చెప్పుకొచ్చారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కేసులు..2023లో 2562 కేసులు నమోదు అవగా.. 2024 లో 4458 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులు కంట్రోల్ చేసేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ కేసుల్లో రూ.23.12 కోట్ల డబ్బును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేశామన్నారు. రూ.21.94 కోట్లు సైబర్ క్రైమ్ బాధితులకు అందజేశామని చెప్పారు. సైబర్ నేరాల్లో 53 మంది విదేశీయులను అరెస్ట్ చేశామన్నారు. 2125 పార్ట్ టైం, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు ఎక్కువయ్యాయన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 15,692 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. 102 మందికి జైలు శిక్ష పడగా.. 3 కోట్ల 42 లక్షల మందికి కోర్టు ఫైన్ విధించిందన్నారు.




# జమ్ముకశ్మీర్ సీఎం నివాసం వద్ద విద్యార్థులు, రాజకీయ నేతలు నిరసన.. పాల్గొన్న ఒమర్ అబ్దుల్లా కుమారుడు


**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా నివాసం వద్ద విద్యార్థులు, రాజకీయ నేతలు నిరసన తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పాలనా యంత్రాంగం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం ఒమర్ అబ్దుల్లా కుమారుడు, ఆయన సొంత పార్టీకి చెందిన ఎన్సీ ఎంపీ రుహుల్లా మెహదీతోపాటు ప్రతిపక్షానికి చెందిన పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ, ఆ పార్టీ నేత వహీద్ పారా, అవామీ ఇతిహాద్ పార్టీ చీఫ్ ఇంజినీర్ రషీద్ సోదరుడు షేక్ ఖుర్షీ తదితర నేతలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.



జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ ఏడాది ఆరంభంలో లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పాలనా యంత్రాంగం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు.కాగా, జమ్ముకశ్మీర్‌లోని రాజకీయాలు ఆర్టికల్ 370, రాష్ట్ర పునరుద్ధరణ చుట్టూ తిరుగుతున్నాయని, అయితే యువత గురించి ఎవరూ మాట్లాడటం లేదని ఇల్తిజా ముఫ్తీ విమర్శించారు. వారికి చాలా డిమాండ్లు ఉన్నాయని తెలిపారు. రిజర్వేషన్లు సమానంగా ఉండాలని అన్నారు. రిజర్వేషన్లు హేతుబద్ధం చేస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన ఎన్సీ ప్రభుత్వం ఆ వాగ్దానాలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.మరోవైపు సీఎం ఒమర్ అబ్దుల్లా ఈ నిరసనపై స్పందించారు. విద్యార్థి నేతలను తన కార్యాలయంలోకి పిలిపించారు. సమస్యలపై వారితో ఆయన మాట్లాడారు.

# మరణానంతరమూ జీవనం...

## అవయవాల్లో ఏవి దానం చేయవచ్చు... ఎంత మందికి ప్రాణం పోయొచ్చు?



తోటి వారి ప్రాణం నిలబెట్టడమన్నది ఓ గొప్ప కార్యం. రోగి ప్రాణాల్ని కాపాడే వైద్యుడిని సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడితో పోల్చింది అందుకే. వైద్యుడనే కాదు ఏ విద్య తెలియని సామాన్యుడు సైతం మానవత్వంతో మరణం అంచుల్లో ఉన్నవారికి మరో జీవితం ప్రసాదించొచ్చు. అంతటి అద్భుత అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం. ఇంతటి విశిష్టత కలిగిన అవయవదానం విషయమై సమాచారాన్ని తెలియజేసే ప్రయత్నమే ఇది.

అవయవ మార్పిడి ఎందుకు చేయాలి?

అవయవాలు కణాలు, కణజాలంతో నిర్మితమై ఉంటాయి. ప్రతీ అవయవం ప్రత్యేకమైన పనులు నిర్వహిస్తూ ఉంటుంది. అవి అవసరానికంటే పది రెట్లు అధిక సామర్థ్యంతో ఉంటాయి. ఉదాహరణకు 20 ఏళ్ల వయసున్న వ్యక్తి గుండె... శరీరానికి అవసరమైన దానికంటే పది రెట్లు అధికంగా రక్తాన్ని పంప్ చేస్తుంటుంది. ఈ మిగులు (అదనపు) సామర్థ్యం ఏదైతే ఉందో అది వయసు పెరుగుతున్న కొద్దీ తగ్గుతూ పోతుంది. ఇలా తగ్గే వాటిలో గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు కీలకమైనవి.

ఇతర అవయవాల కంటే కూడా వయసు పైబడుతున్న కొద్దీ వీటి సామర్థ్యం క్షీణిస్తూ వెళుతుంది. అంటే మిగిలిన శరీరం ఆరోగ్యంగానే ఉంటుంది. కానీ వీటి సామర్థ్యం పడిపోతుంది. ఇలా పూర్తిగా క్షీణించిపోయిన అవయవాన్ని మార్చడం ద్వారా ఆ వ్యక్తి జీవిత కాలం పెంచొచ్చు. వయసు రీత్యానే కాకుండా ఒక్కోసారి కొన్ని రకాల వ్యాధులు, సమస్యల కారణంగా ఏదైనా అవయవం దెబ్బతినే పరిస్థితి రావచ్చు.అయితే, కొన్ని రకాల చికిత్సలతో అవయవ మార్పిడి చేయకుండా తాత్కాలికంగా పని మందగించిన అవయవాన్ని పనిచేయించొచ్చు.

ఉదాహరణకు మూత్ర పిండాల పనితీరు దెబ్బతింటే అందుకు డయాలసిస్ చికిత్స ఒకటి. కానీ, డయాలసిస్ చికిత్సతో మిగిలిన శరీరంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. డయాలసిస్ చేయించుకునే వారికి కార్డియో వాస్క్యులర్ (గుండె జబ్బులు) వ్యాధుల ముప్పు అధికంగా ఉంటుంది. ఎందుకంటే డయాలసిస్ ప్రక్రియ రక్తంలో యాంటీ ఆక్సిడెంట్లను తగ్గించేస్తుంది. మన శరీరంలో హానికారకాలపై పోరాడేందుకు యాంటీ ఆక్సిడెంట్లు ఎంతో కీలకం. అందుకే చాలా కేసుల్లో అవయవాల పనితీరు క్షీణించిపోతే ఉన్న మార్గం అవయవమార్పిడి ఒక్కటే. అంటే ఆరోగ్యవంతుడైన వ్యక్తి నుంచి అవయవాన్ని స్వీకరించి అవసరం ఉన్న వారికి అమర్చడం. దీన్నే ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ గా పేర్కొంటారు. జీవించి ఉన్న లేదా చనిపోయిన వ్యక్తి అవయవ దాత అయి ఉండొచ్చు. వీరిని డోనర్ గా చెబుతారు. తీసుకునే వారిని రిసీపెంట్ అంటారు.


ఎవరు దానం చేయవచ్చు...?

కేన్సర్, హెచ్ ఐవీ వ్యాధి బాధితులు, రక్తంలో లేదా శరీర కణజాలంలో వ్యాధికారక బ్యాక్టీరియా ఉన్న వారు, ఇన్ఫెక్షన్ కు గురైన వారు, గుండె, మూత్రపిండాల వ్యాధులున్న వారు మినహా ఆరోగ్యవంతులైన అందరూ అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉండీ దానం చేసే అవయవాలు ఉన్నాయి. కేవలం మరణానంతరం దానం చేసేవీ ఉన్నాయి.

మూత్ర పిండాలు లి ఊపిరితిత్తులు లి గుండె లి కళ్లు లి కాలేయం లి పాంక్రియాస్ లి కార్నియాలి చిన్నపేగు లి చర్మ కణజాలం లి ఎముక కణజాలం లి గుండె కవాటాలు లి నరాలు లి ఇయర్ డ్రమ్స్ వంటివి దానం చేయచ్చు.

కేన్సర్ పేషెంట్లు సైతం అవయవదానం చేయవచ్చు కానీ, కేన్సర్ ఏ రకం, వైద్య కండిషన్ ఏంటన్న దానిపై ఆధారపడి ఉంటుంది. కేన్సర్ బాధిత దాత నుంచి అవయవం స్వీకరించిన వారికి కేన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన రోగులకు వారి శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా ఉండేందుకు గాను రోగ నిరోధక వ్యవస్థను అణచి ఉంచే (శరీరంలోకి కొత్తగా ఏదైనా చొరబడినప్పుడు అది అవయవం కానీయండి లేదా బ్యాక్టీరియా, వైరస్ కానీయండి దానిపై ఫైట్ చేసి మనల్ని కాపాడడమే రోగ నిరోధక వ్యవస్థ విధి) మందులను ఇస్తారు.

దీంతో దాత నుంచి సేకరించిన అవయవంలో ఏవైనా కేన్సర్ కణాలుంటే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై పోరాడలేదు. దీంతో కేన్సర్ కణాల విస్తరణ రిస్క్ ఉంటుంది. కనుక కేన్సర్ రోగుల నుంచి అవయవదానానికి మొగ్గు చూపరు. అలాగే, అనారోగ్యం అన్నది ఏదో ఒక అవయవానికి సంబంధించినదై, మరోదానిపై దాని ప్రభావం లేకపోతే దానానికి ఇబ్బంది లేదు.



ఏ విధమైన అనారోగ్యం, వ్యాధి, ఇన్ఫెక్షన్ అవయవదానానికి అడ్డంకా, కాదా? అన్నది వైద్యులు నిర్ణయిస్తారు. ఒక వ్యక్తి మరణం తర్వాతే దానం అంశం వస్తుంది. కనుక చనిపోక ముందు ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, వ్యాధుల సమాచారం ఆధారంగా తగిన పరీక్షల తర్వాత అవయవాలు దానానికి అర్హమైనవా, కావా? అన్నది వైద్యులు నిర్ధారిస్తారు.

జీవించి ఉన్న వారు తమ రెండు కిడ్నీల్లో ఒకటి దానం చేయవచ్చు. అలాగే, కొంత పాంక్రియాస్ (క్లోమం), ఊపిరితిత్తుల్లో కొంత భాగం, కాలేయంలో కొంత భాగం, చిన్న పేగులో కొంత భాగాన్ని దానంగా ఇవ్వొచ్చు. మిగిలినవి మరణానంతరమే. జీవించి ఉండీ అవయవాలను దానం చేయాలంటే స్వీకరించేవారు తల్లిదండ్రులు, పిల్లలు, సోదరుడు లేదా సోదరి, తాత, బామ్మలు లేదా మనవళ్లు, మనవరాళ్లు అయి ఉండాలి. కొన్నింటికి చట్టం అనుమతించడం లేదు. కొన్ని సందర్భాల్లో స్నేహితుల నుంచి దానం స్వీకరించొచ్చు.



ఎనిమిది మందికి ప్రాణం

ఎనిమిది అవయవాలతో ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. కాలేయం (1), ఊపిరితిత్తులు (2), మూత్రపిండాలు (2), గుండె (1), పాంక్రియాస్(1), చిన్న పేగు(1). వీటితోపాటు చర్మం, కార్నియా, ఎముక కణాలం, గుండె కవాటాలు, రక్త నాళాలను దానం ఇవ్వడం వల్ల అవి అవసరమైన బాధితులు మెరుగ్గా జీవించే అవకాశం కల్పించొచ్చు.

ఆస్పత్రుల్లో పేర్లు నమోదు...


అవయవదానం స్వీకరించే వారి పేర్లతో దాదాపు అన్ని ఆస్పత్రులు డేటా బేస్ నిర్వహిస్తున్నాయి. అవయవదానానికి సమ్మతించిన వారు దానానికి హామీనిస్తూ ఆస్పత్రులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జీవన్ దాన్ సంస్థలో పేర్లను నమోదు చేసుకోవాలి. ఇలా హామీనిచ్చిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. ఎందుకంటే మరణానంతరం వారు ఆ దానానికి సమ్మతించాల్సి ఉంటుంది కనుక. అలాగే, మొత్తం శరీరాన్ని వైద్య పరీక్షల కోసం దానం చేయడానికి అంగీకరిస్తే మరణానంతరం ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు గాను ముందే ఓ వ్యక్తిని నియమించుకోవాల్సి ఉంటుంది.

చట్టప్రకారం...

అవయవదానం సర్జరీలు నిర్వహించే అన్ని ఆస్పత్రులూ చట్టపరమై నిబంధనలను అనుసరించాలి. ట్రాన్స్ ప్లాంట్ రెగ్యులేటరీ బాడీ పర్యవేక్షిస్తుంటుంది. మన దేశంలో కుటుంబ సభ్యుల ఆమోదమే అవయవదానానికి కీలకం అవుతుంది. అంటే కుటుంబ సభ్యుల సమ్మతి లేకుండా దానానికి అవకాశం లేదు. బ్రెయిన్ డెత్ పేషెంట్ల తాలూకూ తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి ఆమోదం అవసరమవుతుంది.

అవయవదానం సురక్షితమేనా?

దాతల్లో హెచ్ఐవీ, హెపటైటిస్, కేన్సర్, ఇన్ఫెక్షన్ కారకాలు ఉన్నాయా, లేవా అన్నది వైద్యులు నిర్ధారించిన తర్వాతే అవయవదానం చేయాలా, వద్దా అన్నది తేలుస్తారు. దానానికి ముందుకు వచ్చిన వారికి వైద్య సమస్యలు ఉంటే వాటినీ పరీక్షిస్తారు. బ్లడ్ గ్రూప్, రోగ నిరోధక వ్యవస్థ స్థితి, స్వీకర్తతో సరిపోలుతుందీ, లేనిదీ తదితర అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు. పిల్లలు సైతం అవయవదానం చేయవచ్చు. బ్రెయిన్ డెత్ అయిన పిల్లల అవయవాలను వాటి అవసరం ఉన్న చిన్నారులకు మార్పిడి చేసే చికిత్సలు కూడా జరుగుతున్నాయి. కాకపోతే తమకంటే చిన్నగా ఉన్న అవయవాలే వారికి సరిపోతాయి.



బ్రెయిన్ డెత్


మెదడు పనిచేయకుండా ఆగిపోయే స్థితిని బ్రెయిన్ డెత్ గా పేర్కొంటారు. గాయం కారణంగా మెదడు దెబ్బతిని అది పనిచేయకుండా పోతే, ఆ వ్యక్తి ఆపై ఎక్కువ రోజులు జీవించి ఉండడం అసాధ్యం. అయితే, కృత్రిమ వ్యవస్థల సాయంతో శరీరంలోని ఇతర అవయవాల పనితీరును కొనసానగించొచ్చు. ఇలా అవయవాలను దానం చేసే వరకు కృత్రిమ వ్యవస్థల సాయంతో వాటి పనితీరు కొనసాగించొచ్చు. బ్రెయిన్ డెత్ తర్వాత గుండె, కాలేయం, కిడ్నీలు, పేగులు, ఊపిరితిత్తులు, పాంక్రియాస్ ను దానం చేయవచ్చు. కార్నియా, గుండె కవాటాలు, చర్మం, ఎముకలను సహజ మరణం పొందిన వారి నుంచే స్వీకరిస్తారు.

కార్డియాక్ డెత్ (గుండె ఉన్నట్టుండి పనిచేయకుండా పోవడం) కారణంతో మరణించిన వారి అవయవాలు మరొకరికి దానం చేసేందుకు అన్ని వేళలా పనికిరావు. ఎందుకంటే గుండె పనిచేయకుండా ఆగిపోవడం, శ్వాస ప్రక్రియ నిలిచిపోవడం వల్ల ప్రాణం పోతుంది. దీంతో శరీర భాగాలకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ ఆగిపోతుంది. కనుక కార్డియాక్ డెత్ అయిన తర్వాత నిమిషాల వ్యవధిలోనే శరీర అవయవాలు దెబ్బతినడం మొదలవుతుంది. కనుక నిమిషాల వ్యవధిలోనే అవయవ సమీకరణ చేయాల్సి ఉంటుంది.

అటువంటి సందర్భాల్లోనే వారి అవయవాలు పనికొస్తాయి. చాలా తక్కువ కేసుల్లోనే ఇది సాధ్యమవుతుంది. ఆస్పత్రిలోనే కార్డియాక్ డెత్ జరిగితే, లేదా ఆస్పత్రి సమీపంలోనే ఉంటేనే సాధ్యపడుతుంది. పైగా ఇంత సత్వరం సమీకరించిన కీలక అవయవాలకు తగిన మ్యాచ్ అయ్యే స్వీకర్తను గుర్తించడం, అవయవ మార్పిడి చేయడం ఇదంతా సమయంపై ఆధారపడి ఉంటుంది. అయితే, గుండె ఆగిపోవడం వల్ల మరణించిన వారి శరీర కణజాలాలను 12 నుంచి 24 గంటల్లోపు దానం చేయవచ్చు.

కానీ బ్రెయిన్ డెత్ లో మెదడుకు ఎలక్ట్రికల్ యాక్టివిటీ, రక్త సరఫరా నిలిచిపోతుంది. కానీ, శరరంలో ఇతర అవయవాలకు ఇబ్బంది కలగకుండా వెంటిలేటర్, ఇతర పరికరాల సాయంతో పనిచేయించొచ్చు. కనుక బ్రెయిన్ డెత్ కు గురైన వారి అవయవాలు దానానికి ఎక్కువగా ఉపయోగపడతాయి. బ్రెయిన్ డెత్ అయినప్పటికీ శరీర అవయవాలు పనిచేస్తుంటాయి కనుక తగినంత సమయం లభిస్తుంది. దాంతో ఆ అవయవాలకు సరిపోలే మ్యాచింగ్ ను గుర్తించడం, అవయవాలు సేకరించి, వాటిని మార్పిడి





ఉంటుంది.సమాచారం ఇలా... మరణం లేదా బ్రెయిన్ డెత్... ఆస్పత్రిలో ఈ తరహా కేసులు నమోదైనప్పుడు ఆ సమాచారం ఆర్గాన్ ప్రొక్యూర్ మెంట్ విభాగాలకు వెంటనే వెళ్లిపోతుంది. అప్పుడు ఆ వివరాల ఆధారంగా సంబంధిత వ్యక్తి అవయవదానానికి అంగీకరించి ఉన్నారా లేదా చెక్ చేస్తారు. సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యులను సంప్రదించి అవయవ సేకరణకు ఆమోదం తీసుకోవడం, వారిని ఒప్పించడం వంటివి జరుగుతాయి. అంగీకారం లభిస్తే ఆ తర్వాత వేగంగా ఏర్పాటు చేస్తారు. ఎంత సమయం పాటు దాత శరీరం నుంచి గుండెను బయటకు తీసిన తర్వాత దాని జీవిత కాలం కేవలం సగటున నాలుగు గంటలు. ఊపిరితిత్తులు కూడా అంతే. మూత్రపిండాలకైతే 30 గంటల్లోపే మార్పిడి చేసేయాలి. లివర్, పాంక్రియాస్ కు అయితే సేకరించిన దగ్గర్నుంచి 12 గంటల్లోపు మరొకరిలో ఏర్పాటు చేసేయాలి. అందరిలోనూ, అన్ని సమయాల్లోనూ ఇంతే సమయం అని చెప్పలేం. కొన్ని సందర్భాల్లో ఇంత కంటే తక్కువ సమయం పాటే ఆ అవయవాల పనితీరు మారకుండా ఉంటుంది. అందుకే దాత నుంచి అవయవాన్ని తీసిన వెంటనే ఎంత త్వరగా వీలైతే అంత త్వరితంగా దాన్ని స్వీకర్త శరీరంలో అమర్చాలి. అమర్చిన శరీరాన్ని స్వీకర్త శరీరం నిజానికి అంగీకరించదు. రోగ నిరోధక వ్యవస్థ దాన్ని తిరస్కరించి దాడి చేస్తుంది. అందుకే దాన్ని బ్లాక్ చేసేందుకు మందులు ఇస్తారు. కొన్ని మందులైతే జీవిత కాలం పాటు వాడాలి. అవయవాన్ని దాత నుంచి తీసుకుని అమర్చేలోపు కొంత దెబ్బతినడం జరిగితే అది స్వీకర్త శరీరంలో రికవరీ అయ్యేందుకు కొంత సమయం తీసుకుంటుంది. మూత్రపిండాన్ని దాత నుంచి తీసుకుని ఎవరికైతే ప్రవేశపెడతామో వారిలో అది 9 ఏళ్ల పాటు పనిచేస్తుంది. జీవించి ఉన్న వారు ఊపిరితిత్తుల నుంచి కొంత భాగాన్ని దానం చేయవచ్చు కానీ అది తిరిగి మళ్లీ ఏర్పడదు. పాంక్రియాస్ లో కొంత భాగం దానం చేసినప్పటికీ దాతలో మిగిలి ఉండే పాంక్రియాస్ చక్కగానే పనిచేస్తుంది. అలాగే, పేగుల్లోనూ కొంత భాగం దానం చేయడం వల్ల పనితీరుకు విఘాతం కలగదు. కాలేయంలో కొంత భాగాన్ని నిక్షేపంలా దానంగా ఇవ్వొచ్చు. అలా ఇచ్చినది తిరిగి నిర్మితమవుతుంది. తిరిగి కణాల వృద్ధి జరిగి, కణజాలం నిర్మితమయ్యే అవకాశం ఉన్న ఏకైక అవయవం కాలేయమే. కార్నియా అన్నది కంటిపై ఉండే పారదర్శక పొర. కంటి ప్రాథమిక దృష్టిలో భాగం ఇది. ప్రమాదం కారణంగా లేదా ఇన్ఫెక్షన్, వ్యాధి కారణంగా కంటి చూపు పోయిన వారికి కార్నియాను రీప్లేస్ చేయమడం వల్ల కంటి చూపు తిరిగి వస్తుంది. కాలిన గాయాల బాధితులకు చర్మం మార్పిడి చేయాల్సి వస్తుంది. గుండె బైపాస్ సర్జరీ చేయించుకునే వారికి దాతల నరాలను ఉపయోగిస్తుంటారు. రక్తం, రక్తంలో ప్లేట్ లెట్స్, మూల కణాలు దానంగా ఇవ్వతగినవే. సాధారణగా ఆస్పత్రుల్లో మరణించిన సందర్భాల్లో ఎక్కువగా అవయవదానానికి వీలవుతుంది. వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు కనుక. బ్రెయిన్ డెడ్ అయిన కేసుల్లో ఈ చాన్సెస్ మరింత ఎక్కువ. మన దేశంలో ఉన్న రికార్డుల ప్రకారం ఏడాదిన్నర వయసున్న బేబీ, 83 ఏళ్ల వయసున్న మహిళ (అతి తక్కువ, అతి పెద్ద వయసులో) అవయవదానం చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు అవయవదానానికి గాను జీవన్ దాన్ ట్రస్ట్ వద్ద నమోదు చేసుకున్న వారి సంఖ్య 2017 నవంబర్ 26 నాటికి 10,557 మంది. నాగార్జున, ఫరాఖాన్, సమంత, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియాంకా చోప్రా, మాజీ డీజీపీ అనురాగ్ శర్మ, పుల్లెల గోపీచంద్ తదితర ప్రముఖులు అవయవదానానికి ముందుకు వచ్చినవారే. మరణం తర్వాత జీవించి ఉండే అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం!



# ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ.. భారత్ పాక్ హైవోల్టేజ్ మ్యాచ్ ఎప్పుడంటే..?



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్నది. ఈ మెగా ఈవెంట్‌కు పాక్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ఈ ఐసీసీ ఈవెంట్‌కు భారత్ జట్టును పంపేది లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. టీమిండియాను పాక్‌కు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని బీసీసీఐ పట్టుబట్టింది. మొదట ఇందుకు నిరాకరించిన పాక్ బోర్డు.. ఆ తర్వాత దిగివచ్చింది. భవిష్యత్‌లో భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌ని సైతం హైబ్రిడ్ మోడల్‌లోనే ఆడుతామని షరతు విధించింది. దీనికి ఐసీసీతో పాటు బీసీసీఐ అంగీకరించడంతో ట్రోఫీపై నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి. పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న టోర్నీలో.. భారత్ తన మ్యాచులన్నీ యూఏఈలో ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీకి యూఏఈని 'తటస్థ వేదిక పీసీబీ అధికార ప్రతినిధి అమీర్ మీర్ పేర్కొన్నారు.పాక్‌తో టీమిండియా సమరం ఎప్పుడు..?చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఐసీసీ ఇంకా ప్రకటించలేదు. త్వరలోనే ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఓ నివేదిక ప్రకారం.. ఫిబ్రవరి 19న కరాచీలో న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ తలపడుతుంది. అలాగే, 27న రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో తలపడుతున్నది. ఛాంపియన్స్ ట్రోఫీలో కీలకమైన భారత్-పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23న ఆదివారం జరుగనున్నది. అయితే, చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ని ఐసీసీ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను పాక్ బోర్డు సిద్ధం చేసి ఐసీసీకి పంపింది. హైబ్రిడ్ మోడల్ నేపథ్యంలో షెడ్యూల్‌ను సవరించి.. త్వరలోనే ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.చాంపియన్స్ ట్రోఫీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో పాటు న్యూజిలాండ్ ఉన్నది. భారత్ గ్రూప్ దశలో పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో మ్యాచులన్నీ యూఏఈ వేదికగా జరుగుతాయి. 20న బంగ్లాదేశ్‌తో, న్యూజిలాండ్‌తో మార్చి 2న తలపడనున్నట్లు సమాచారం. ఇక గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. టీమిండియా మ్యాచులు మినహా గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికగా జరుగుతాయి.సమాచారం మేరకు.. రెండు సెమీఫైనల్స్ మార్చి 4వ, 5వ తేదీల్లో జరుగనున్నాయి. మార్చి 9న ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కు రిజర్వ్‌డే ఉంటుంది. టీమిండియా సెమీ ఫైనల్‌కు చేరితే దుబాయిలోనే ఆడుతుంది. లేకపోతే పాక్‌లోని లాహోర్‌లో మ్యాచ్ జరుగుతుంది. అలాగే, టీమిండియా ఫైనల్‌కు చేరినా దుబయి వేదికగానే జరుగుతుంది. హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచులు జరుగుతాయని ఐసీసీ గురువారం ప్రకటించింది. ఐసీసీ టోర్నమెంట్‌ల సమయంలో ఒక దేశం.

# అచ్చొచ్చిన మెల్‌బోర్న్ స్టేడియంలో విరాట్ కోహ్లీ రాణించేనా..? సచిన్, రహానే రికార్డులను బ్రేక్ చేసేనా..?



ఈ నెల 26 నుంచి మెల్‌బోర్న్‌లో భారత్ ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్ట్ మొదలుకానున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచులు ముగిశాయి. ప్రస్తుతం టీమిండియా, ఆసిస్ చెరో మ్యాచ్‌లో విజయం సాధించగా.. ఒక టెస్టు డ్రాగా ముగింది. పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 295 పరుగుల తేడాతో గెలుపొందింది. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా పది వికెట్ల తేడాతో విజయం సాధించింది. గబ్బా టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇరుజట్లు మెల్‌బోర్న్ టెస్ట్‌కు సిద్ధమవుతున్నాయి. చివరిసారిగా మెల్‌బోర్న్ మైదానంలో విరాట్ కోహ్లీ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించి.. పాక్‌పై భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు.టీ20 ప్రపంచకప్‌లో విజయాన్ని అందించిన విరాట్ మెల్‌బోర్న్ స్టేడియంలో విరాట్ భారత్‌కు అద్వితీయమైన విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ రెండేళ్ల క్రితం టీ20 వరల్డ్ కప్ 2022 సందర్భంగా జరిగింది. ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 53 బంతుల్లో అజేయంగా 82 పరుగులు చేసి భారత్‌కు అసాధ్యమైన విజయాన్ని అందించాడు. అప్పుడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్  విరాట్ మరోసారి వీరవిహారం చేసి విమర్శకులకు ధీటుగా సమాధానమిచ్చాడు. దాదాపు రెండేళ్ల తర్వాత భిన్నమైన ఫార్మాట్‌లో విరాట్ ఎంసీజీలో మ్యాచ్ ఆడబోతున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మొదటి మ్యాచ్‌లో పెర్త్‌లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత మిగతా ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతనకు అచ్చొచ్చిన మైదానం విరాట్ బ్యాట్‌తో విమర్శలకు బదులిస్తూ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.మెల్‌బోర్న్‌లో విరాట్‌కు పాపులారిటీ..మెల్‌బోర్న్‌లో విరాట్‌కు మంచి పాపులారిటీ ఉన్నది. టూర్ గైడ్‌ల నుంచి సెక్యూరిటీ సిబ్బంది వరకు విరాట్ పేరును జపిస్తుంటారు. ఎంసీజీలోని ఆస్ట్రేలియన్ స్పోర్ట్స్ మ్యూజియం టికెట్ కౌంటర్ వద్దకు చేరుకోగానే.. అందరికీ విరాట్ ఫొటోలు కనిపిస్తాయి. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో 2018-19లో తొలిసారిగా సిరీస్ గెలిచిన తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ముద్దాడిన కోహ్లీ.. ఎంసీజీలో జరిగిన మూడో టెస్టులో జట్టుతో కలిసి సంబరాలు చేసుకుంటున్న చిత్రాలు అక్కడ ఉన్నాయి. పలువురు అభిమానులు అతని ఆటను చూసేందుకు వస్తుంటారు. పెర్త్‌లో నివాసం ఉంటున్న గుజరాత్‌కు చెందిన సలోని అనే మహిళ.. క్రిస్మస్ సెలవుల్లో మెల్‌బోర్న్‌లో టెస్ట్ చూసేందుకు వస్తుంటానని చెప్పింది. తొలిసారిగా మెల్‌బోర్న్‌లో విరాట్ సెంచరీ చేయడం సంతోషంగా అనిపించిందని.. విరాట్ దూకుడు అంటే తనకు ఇష్టమని చెప్పింది. మైదానంలో అతన్ని చూడడం సరదాగా ఉంటుందని.. అతని ఫిట్‌నెస్‌కు సాటిలేదని తెలిపింది. 2011లో కోహ్లీ తొలి బాక్సింగ్ డే టెస్టు ఆడిన విరాట్‌విరాట్ తొలిసారిగా 2011లో బాక్సింగ్ డే టెస్టు ఆడాడు. ఆ మ్యాచ్‌లో ఏడో స్థానంలో వచ్చి.. తొలి ఇన్నింగ్స్‌లో 11 పరుగులు చేశాడు. రెండు క్యాచులు సైతం పట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవలేకపోయాడు. ఆ తర్వాత 2014లో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 169 పరుగులు చేశాడు. అజింక్యా రహానేతో కలిసి 262 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రెండో ఇన్నింగ్స్‌లో 54 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించడంలో కీలకపాత్ర పోషించాడు.చివరిసారిగా 2018లో మెల్‌బోర్న్‌లో టెస్ట్..2018లో ఆస్ట్రేలియాలో చివరిసారిగా కోహ్లీ బాక్సింగ్ డే టెస్టు ఆడగా.. ఆ తర్వాత మెల్‌బోర్న్‌లో కెప్టెన్ కోహ్లీ ఈ మైదానంలో తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు చేసినా రెండో ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవలేకపోయాడు. బుమ్రా తొమ్మిది వికెట్లు కూల్చి భారత్ విజయానికి బాటలు వేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 2-1 ఆధిక్యంలోకి వచ్చేలా చేశాడు. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మైదానమైన ఎంసీజీలో కోహ్లీ 52.66 సగటుతో మూడు టెస్టుల్లో 316 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. భారత్ తరపున ఎంసీజీలో అత్యధిక పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ (10 మ్యాచ్‌లలో 449 పరుగులు) చేశాడు. రహానే (ఆరు మ్యాచ్‌ల్లో 369 పరుగులు) పరుగులు చేయగా.. సచిన్ కంటే విరాట్ 133 పరుగులు, రహానే కంటే 53 పరుగులు వెనుకపడ్డాడు.టీమిండియాకు కలిసొచ్చిన మైదానంటెస్టుల్లో కోహ్లీతో పాటు భారత జట్టుకు ఎంసీజీ కలిసివచ్చిన స్టేడియం. 1978లో ఈ మైదానంలో ఆస్ట్రేలియా గడ్డపై భారత్ తొలిసారిగా 222 పరుగుల తేడాతో విజయం సాధించింది. భగవత్ చంద్రశేఖర్ ఆ మ్యాచ్‌లో 12 వికెట్లు పడగొట్టాడు. కోహ్లీ కెప్టెన్సీలో 2018-19లో తొలిసారిగా ఆస్ట్రేలియాలో భారత్ టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది.

# ఆసియా క్వీన్ భారత్ భారత జట్టు అండర్-19 ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది



టోర్నమెంట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న తెలుగు బ్యాటర్ గొంగడి త్రిష ఫైనల్లోనూ అదరగొట్టింది. క్లిష్టమైన పిచ్‌పై ఓపెనర్‌గా దిగిన త్రిష (47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) మెరుపు...ఆసియా క్వీన్ భారత్‌అండర్-19 టీ20 చాంపియన్‌షిప్
హాఫ్ సెంచరీతో మెరిసిన త్రిషఫైనల్లో బంగ్లాదేశ్ చిత్తుకౌలాలంపూర్: భారత జట్టు అండర్-19 ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. టోర్నమెంట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న తెలుగు బ్యాటర్ గొంగడి త్రిష ఫైనల్లోనూ అదరగొట్టింది. క్లిష్టమైన పిచ్‌పై ఓపెనర్‌గా దిగిన త్రిష (47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) మెరుపు హాఫ్ సెంచరీతో భళా అనిపించింది. దాంతో బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన మహిళల అండర్-19 ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ ఫైనల్లో యువ భారత్ 41 పరుగులతో ఘన విజయం సాధించింది. తద్వారా తొలిసారి నిర్వహించిన టోర్నీ టైటిల్ అందుకుంది. టాస్ కోల్పోయి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 117 పరుగులు సాధించింది. మిథిలా వినోద్ (17), కెప్టెన్ నికీ ప్రసాద్ (12) పర్లేదనిపించారు. ఫర్జానా నాలుగు వికెట్లు పడగొట్టింది.
స్వల్ప ఛేదనలో భారత స్పిన్నర్లు ఆయుషి (3/17), పరునిక (2/12), సోనమ్ (2/13) ధాటికి బంగ్లాదేశ్ 18.3 ఓవర్లలో 76 పరుగులకే కుప్పకూలింది. ఫిర్దౌస్ (22), ఫహోమిద (18) మాత్రమే రాణించారు. త్రిష 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస'గా నిలవడం విశేషం.

## జస్ప్రీత్ బుమ్రా, స్టీవ్ స్మిత్‌పైనే అందరి దృష్టి.. బాక్సింగ్ డే టెస్టులో ఊరిస్తున్న రికార్డులు..!



బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఈ నెల 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్ట్ జరగనున్నది. ఈ బాక్సింగ్ డే టెస్టుపై అందరి దృష్టి ఇద్దరు ఆటగాళ్లపైనే పడింది. ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో కాదు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా. మరొకరు ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్. ఈ ఇద్దరు పలు రికార్డులకు దగ్గరలో ఉన్నారు. ఈ సిరీస్‌లో మిస్టరీ స్పిన్నర్ జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. టెస్టుల్లో 200 వికెట్ల మైలురాయిని అందుకునేందుకు కేవలం ఆరు వికెట్ల దూరంలో ఉన్నాడు. ఈ టెస్ట్‌లో ఆరు వికెట్లు తీస్తే భారత్ నుంచి ఈ ఘనత సాధించిన ఐదో ఫాస్ట్ బౌలర్‌గా నిలువనున్నాడు. ఇప్పటి వరకు కపిల్ దేవ్, ఇషాంత్ శర్మ, జవగల్ శ్రీనాథ్, మహమ్మద్ షమీ మాత్రమే ఈ ఘనతను సాధించారు. స్పిన్నర్లతో కలిసి మొత్తం 11 మంది టీమిండియా బౌలర్లు 200 వికెట్ల క్లబ్‌లో చేరారు.మరో వైపు బ్రిస్బేన్ సెంచరీ హీరో స్టీవ్ స్మిత్ సైతం టెస్టులు పదివేల పరుగులకు చేరువయ్యాడు. ప్రస్తుతం 191 పరుగుల దూరంలో ఉండగా.. నాలుగో టెస్ట్‌లో రాణిస్తే పదివేల పరుగులు చేసిన నాలుగో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌గా రికార్డులకెక్కనున్నాడు. ఇప్పటి వరకు అలన్ బోర్డర్, స్టీవా, రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించారు. స్మిత్ తన కెరీర్‌లో ఆరుసార్లు టెస్టుల్లో 191.. అంతకంటే ఎక్కువగానే పరుగులు చేశాడు. స్మిత్ 2014లో ఎంసీజీలో జరిగిన టీమిండియాతో జరిగిన టెస్టులో 192 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించడంలో కీలకపాత్ర పోషించాడు.

## మరోసారి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ.. విషమంగా ఆరోగ్యం



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ చిన్ననాటి స్నేహితుడు, భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ మరోసారి ఆసుపత్రి పాలయ్యారు. గత శనివారం కాంబ్లీ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిసింది. మీడియా కథనాల ప్రకారం చికిత్సకు కాంబ్లీ సహకరిస్తున్నప్పటికీ.. పరిస్థితి మాత్రం విషమంగా  ఉన్నట్లు తెలిసింది. ఆయన ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు, అభిమానులు కాంబ్లీ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారు.కాంబ్లీ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే నడవలేని స్థితిలో వీల్‌చైర్‌లో కనిపించారు. దీంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే, తాను బాగానే ఉన్నానంటూ కాంబ్లీ తెలిపారు. ఇప్పుడు మరోసారి ఆసుపత్రిపాలవడంతో క్రికెట్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

## సఫారీలపై పాకిస్థాన్ క్లీన్ స్వీప్.. మూడో వన్డేలో విక్టరీ



**జొహన్నస్‌బర్గ్:** సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ క్లీన్ స్వీప్ చేసింది. మూడవ వన్డేలో డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం.. 36 రన్స్ తేడాతో పాక్ విజయం సాధించింది. పాకిస్థాన్ ఓపెనర్ సయిమ్ అయూబ్ 94 బంతుల్లో 101 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వాండరర్స్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ తొలుత 9 వికెట్ల నష్టానికి 308 రన్స్ చేసింది. ఆ తర్వాత వర్షం వల్ల మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదిరించారు. 308 టార్గెట్‌తో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 42 ఓవర్లలో 271కు ఆలౌటైంది.పాక్ బ్యాటర్ అయూబ్ రెండు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. బాబర్ ఆజమ్‌తో రెండో వికెట్‌కు114 రన్స్ జోడించాడు. ఆ తర్వాత రిజ్వాన్‌తో కలిసి మూడో వికెట్‌కు 93 రన్స్ జోడించాడు. 22 ఏళ్ల అయూబ్ తొలి వన్డేలో కూడా సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్‌లో అయూబ్ రెండు సిక్సర్లు, 13 ఫోర్లు బాదాడు. మిడిల్ ఆర్డర్‌లో సల్మాన్ ఆఘా 33 బంతుల్లో 48 రన్స్ చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్ కగిసో రబడ 3 వికెట్లు తీసుకున్నాడు.ఛేజింగ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్ క్లాసెన్ అత్యధికంగా 81 రన్స్ చేశాడు. బాష్ 40 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. పాక్ స్పిన్నర్ సుఫియాన్ ముఖీమ్ 52 రన్స్ ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నాడు. తొలి వన్డేను 3 వికెట్ల తేడాతో, రెండో వన్డేను 81 రన్స్ తేడాతో పాక్ గెలిచిన విషయం తెలిసిందే. అయితే టీ20 సిరీస్‌ను మాత్రం 2-0 తేడాతో దక్షిణాఫ్రికా గెలిచింది. గురువారం నుంచి రెండు దేశాల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనున్నది.

### అంగరంగ వైభవంగా

## పీవీ సింధు వివాహం..

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయి  సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు,



అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 24న (రేపు) హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈసారి ఆ తప్పు జరగదు.. ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది

ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో





కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా-వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి.

# ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావులేదు: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావులేదని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదన్నారు. సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన అంశం కోర్టులో ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎక్స్ వేదికగా అన్నారు. నిందితులకు బెయిల్..స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజకవర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందులను వనస్థలిపురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు.



# ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా..? మంత్రి సీతక్క విమర్శలు..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప మూవీకి జాతీయ అవార్డు రావడంపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులు ఇస్తారా? అంటూ మండిపడ్డారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడారు. సందేశాత్మక చిత్రాలకు అవార్డులు రావడం లేదన్న మంత్రి.. పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులు ఇస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలను ప్రోత్సహిస్తుందో ఆలోచించాలన్నారు. మానవ హక్కులను కాపాడే న్యాయవాది జీరో అయితే.. స్మగ్లింగ్ చేసే నటుడు హీరో ఎలా అవుతాడని ఆమె ప్రశ్నించారు. సినిమాలో స్మగ్లర్ హీరో అని.. కానీ, స్మగ్లింగ్‌ను కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతాడని ప్రశ్నించారు. ఈ తరహా సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయంటూ ఆక్షేపించారు. రెండు మర్డర్లు చేసిన వ్యక్తిని పుష్ప-2 థియేటర్‌లో పట్టుకున్నారన్నారు. సందేశాత్మక చిత్రాలు తీస్తేనే ఆదరించాలంటూ ప్రజలకు సూచించారు. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సి



ఉందన్నారు. సినిమాలను తాము గౌరవిస్తామని, సినిమాలు ఓ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమేనన్నారు. కానీ, ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారనేది ముఖ్యమని.. నటులు, నిర్మాతలు, దర్శకులు ఈ సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లే ఆలోచనలతో సినిమాలు తీయాలని సూచించారు. ప్రస్తుతం మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇటీవల సంధ్య థియేటర్ తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. తొక్కిసలాటకు సంబంధించిన కారణాలు, హీరో అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత హీరో అల్లు అర్జున్ మీడియా సమావేశంలో తన వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. ప్రెస్‌మీట్ అనంతరం సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలు అల్లు అర్జున్‌పై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు అల్లు అర్జున్ పాల్పడగా.

# అది నిజంగా నా విజయమే 'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ.
వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది



కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

# క్రికెట్‌కి సచిన్.. ఇండియన్ సినిమాకు శంకర్



'శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్విక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా.

# యాపిల్‌ని కన్నడలో ఏమంటారో చెప్పండి?



కన్నడ స్టార్ సుదీప్ ప్రస్తుతం తన తాజా సినిమా 'మ్యాక్స్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ నెల 25న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా కన్నడ మీడియాకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సుదీప్‌తో ఓ విలేఖరి.. 'మీరు కన్నడ నటుడు అయ్యుండి సినిమాకు ఇంగ్లిష్‌లో పేరు ఎందుకు పెట్టారు?' అని ప్రశ్నించాడు. దాంతో సుదీప్ కాసేపు మౌనంగా ఉండిపోయారు. అనంతరం ఆ విలేఖరి వైపు సూటిగా చూస్తూ.. అతనికి తనముందున్న మైకుల్ని చూపిస్తూ.. వీటిని కన్నడంలో ఏమంటారు? అనడిగారు. సదరు విలేఖరి నుంచి సమాధానం లేదు. 'సరే.. వీటిని ఇంగ్లిష్‌లోనే ఎందుకు పిలుస్తారు?.. నేను కన్నడ నటుడ్నని ప్రపంచానికి తెలుసు. ఎందుకంటే కన్నడలోనే మాట్లాడతాను కాబట్టి. నేనున్న సినిమా కన్నడ సినిమా అని కూడా అందరికీ తెలుసు. ఇక పేరుతో ప్రమేయం ఏముంది? అలా అయితే.. కర్ణాటకలో ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ ఉండకూడదు. అసలు మీ సమస్య ఏంటి? ఏ ఫర్ యాపిల్ అంటారు కదా.. యాపిల్‌ను కన్నడలో ఏమంటారో చెప్పండి?' అని ప్రశ్నిచే సరికి సదరు విలేఖరి నీళ్లు నమిలాడు.

# సంధ్య థియేటర్ బాధిత కుటుంబానికి.. మైత్రి మూవీ మేకర్స్ రూ.50లక్షల ఆర్థిక సాయం!

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి మైత్రి మూవీస్ ఆర్థిక సాయం ప్రకటించింది. నిర్మాణ సంస్థ నిర్మాత నవీన్ బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని సోమవారం కలిసి ఆయన చెక్కును అందజేశారు. పుష్ప-2 చిత్రాన్ని నిర్మించిన మైత్రి మూవీస్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో నేపథ్యంలో ఈ నెల 4న తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌రెడ్డి హీరో అల్లు అర్జున్‌తో పాటు సినీ ప్రముఖులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదని.. కనీసం కుటుంబాన్ని సైతం పరామర్శించలేదని ఆయన విమర్శించిన విషయం తెలిసిందే. అయితే, తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకుంటామని అల్లు అర్జున్‌తో పాటు చిత్రబృందం ప్రకటించింది. ఈ క్రమంలోనే మైత్రి మూవీ మేకర్స్ బాధిత కుటుంబానికి అందజేసింది.

# మోహన్‌బాబుకు ఇక తిప్పలేనా?.. బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు



తెలంగాణ హైకోర్టులో ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. విలేకరులపై దాడి కేసులో మోహన్‌బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టు చేయకుండా కోర్టులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఆరోగ్య సంబంధిత కారణాలతో ఆయన మందస్తు బెయిల్‌ను కోరారు. మోహన్‌బాబుకు గుండె, నరాల సమస్యలు ఉన్నాయని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన దేశంలో ఉన్నారని కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబు ఎక్కడకి వెళ్లలేదని.. మనుమరాలు పుట్టిన రోజు వేడుకల కోసం దుబాయి వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్నట్లుగా న్యాయవాది కోర్టుకు చెప్పారు. అయితే, మోహన్‌బాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు మోహన్‌బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. దిగువ కోర్టును ఆశ్రయించాలని మోహన్‌బాబుకు కోర్టు సూచించింది. ఇటీవల జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయనకు, పెద్ద కొడుకు విష్ణు, మనోజ్ గొడవలు జరిగిన విషయం తెలిసిందే. అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు దాడి చేశారు. దాంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అరెస్టు చేయకుండా ఆయన కోర్టును ఆశ్రయించగా.. నిరాశే ఎదురైంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861